


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



సంపుటి 7 | సంచిక 141 | కర్నూలు | శుక్రవారం, 06 అక్టోబర్ 2023 | పేజీలు 8 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari


# నేపాల్‌లో చైనా ఆటలకు చెక్ పెట్టిన భారత్ !

చైనా రుణంతో నేపాల్‌లోని లుంబినీ, పోఖ్రాలలో నిర్మితమైన రెండు అంతర్జాతీయ విమానాశ్రయాలు ఉపయోగంలో లేనివిగా మారాయి. ఈ రెండు విమానాశ్రయాల్లో టెర్మినల్ భవనం నుంచి రన్‌వే వరకు నిర్మాణం చాలా కాలం క్రితమే పూర్తయింది. ప్రతిరోజూ ఒకటోరెండో దేశీయ విమానాలు టేకాఫ్, ల్యాండింగ్ అవుతున్నాయి. అయితే ఈ విమానాశ్రయాలు ఇప్పటికీ అంతర్జాతీయ విమానాల రాక కోసం వేచి చూస్తున్నాయి. ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని చూసి వ్యాపార దృష్టితో పెద్దఎత్తున అప్పులు చేసి, భూములు కొని, విలాసవంతమైన హోటళ్లను నిర్మించినవారు ఇప్పుడు ఆదాయం లభించక ఇబ్బందులు పడుతున్నారు. ఈ హోటళ్లు నిత్యం ఖాళీగా కనిపిస్తున్నాయి. ప్రతి సంవత్సరం లక్షల మంది బౌద్ధ పర్యాటకులు లుంబినీని సందర్శిస్తారు. అయితే వారిలో ఎక్కువ మంది ఖాట్మండు నుండి దేశీయ విమానాల ద్వారా నగరానికి చేరుకుంటారు. పోఖ్రాలోనూ ఇదే పరిస్థితి ఉంది. ఇక్కడ అంతర్జాతీయ విమానాశ్రయాలు నిర్మించినా పర్యాటకుల సంఖ్య ఆశించిన స్థాయిలో పెరగకపోవడానికి భారత్, చైనాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలే కారణమని నేపాల్ భావిస్తోంది. లుంబినీ డెవలప్‌మెంట్ ట్రస్ట్ తెలిపిన వివరాల ప్రకారం 2022లో నేపాల్ ప్రభుత్వం చైనా రుణంతో గౌతమబుద్ధ అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి 76 మిలియన్ డాలర్ల మొత్తాన్ని వెచ్చించింది. గత ఏడాది మేలో ఈ విమానాశ్రయం కార్యకలాపాలు ప్రారంభించింది. ఈ విమానాశ్రయం కారణంగా పర్యాటకులు రాజధాని ఖాట్మండు నుండి 250 కిలోమీటర్ల దూరం ప్రయాణించే బదులు నేరుగా లుంబినీకి చేరుకోవచ్చు. అయినప్పటికీ పర్యాటకుల సంఖ్యలో ఊహించిన పెరుగుదల కనిపించడం లేదు. లుంబినీ విమానాశ్రయం నుంచి అంతర్జాతీయ విమానాలు క్రమం తప్పకుండా నడిస్తే విదేశీ పర్యాటకుల రాక పెరుగుతుందని విమానయాన, పర్యాటక రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే భారత్ తన గగనతలం గుండా విమానాలు పశ్చిమ దిశగా వెళ్లేందుకు నిరాకరించిందని నేపాలీ అధికారులు చెబుతున్నారు. దీని ప్రకారం చూస్తే గౌతమ బుద్ధ విమానాశ్రయానికి చేరుకోవడానికి విమానాలేవీ భారతదేశం మీదుగా ప్రయాణించలేవు. చిన్న విమానాలకు మాత్రమే మినహాయింపు ఉంది. గత ఏడాది డిసెంబర్‌లో భారత్, చైనా సైన్యాల మధ్య ఘర్షణ జరిగింది. గౌతమబుద్ధ విమానాశ్రయం



ట్రాఫిక్ కోసం తెరిచిన ఏడు నెలలకే ఈ ఘటన జరిగింది. ఇందులో రెండు వైపుల సైనికులు చనిపోయారు. కాగా ఖాట్మండు విమానాశ్రయం ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. 2015లో సంభవించిన శక్తివంతమైన భూకంపం కారణంగా దీనిని కొంతకాలం మూసివేశారు. పోఖ్రాలోని మూడో అంతర్జాతీయ విమానాశ్రయం కూడా లుంబినీ తరహా సంక్షోభాన్నే ఎదుర్కొంటోంది. పోఖ్రాలో అన్నపూర్ణ పర్వతాల అద్భుతమైన దృశ్యాలు కనువిందు చేస్తాయి. వీటిని చూసేందుకు ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. ఈ ఏడాది జనవరిలో కొత్తగా నియమితులైన నేపాల్ ప్రధానమంత్రి పుష్ప కమల్ దహల్ ప్రచండ ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించారు.

## ఎలాన్ మస్క్‌కు భారీ షాక్



**వాషింగ్టన్, అక్టోబర్ 5(శ్రీచక్ర) :**
టెస్లా, స్పేస్ ఎక్స్, ఎక్స్ (ట్విటర్) అధినేత ఎలాన్ మస్క్‌కు భారీ షాక్ తగిలింది. భారత సంతతికి చెందిన మాజీ ఎక్స్ సీఈవో పరాగ్ అగర్వాల్, పాలసీ హెడ్ విజయా గద్దె విజయ సహా ఇతర ఎగ్జిక్యూటివ్‌లు 1.1 మిలియన్ డాలర్ల లీగల్ ఫీజులను గెలుచు కున్నారు. ఎక్స్‌లో పనిచేసే సమయంలో సంస్థ (ఎక్స్) కోసం నిబంధనల్ని ఉల్లంఘించి మరి పనిచేశాం. దీంతో చట్టపరమైన సమస్యలు ఎదురవుతున్నాయి. వాటిని ఎదుర్కొనేందుకు తమకు ఎక్స్ 1.1 మిలియన్ డాలర్ల మేర నష్టపరిహారం కావాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఫిర్యాదుపై సుదీర్ఘ కాలం పాటు జరిగిన విచారణ అనంతరం తాజాగా, డెలావేర్ ఛాన్సరీ కోర్టు న్యాయమూర్తి కాథలీన్ సెయింట్ జె. మెక్‌కార్మిక్ పరాగ్ అగర్వాల్ అతని బృందానికి అనుకూలంగా తీర్పునిచ్చారంటూ పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. ఈ ముగ్గురు టాప్ ఎగ్జిక్యూటివ్‌లు ట్విట్టర్‌ను విడిచిపెట్టినప్పుడు దాదాపు 90 నుంచి 100 మిలియన్ల ఎగ్జిట్ ప్యాకేజీని పొందారు. విధుల నుంచి తొలగించినందుకు నష్టపరిహారంగా పరాగ్ అగర్వాల్ దాదాపు 40 మిలియన్ల డాలర్ల భారీ మొత్తాన్ని అందుకున్నట్లు సమాచారం.

## 2024 తర్వాత పవన్‌తో రెండు సినిమాలు తీస్తా

- ఏపీ మంత్రి జోగి రమేష్ సంచలన వ్యాఖ్యలు



**అమరావతి,అక్టోబర్5(శ్రీచక్ర) :**
జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌పై సెటైర్లు వేశారు ఏపీ మంత్రి జోగి రమేష్.. తాడేపల్లిలో ఈ రోజు మీడియాతో మాట్లాడిన ఆయన.. పెడనలో పవన్ కల్యాణ్ వారాహి విజయయాత్రపై సంచలన వ్యాఖ్యలు చేశారు.. ఇదే సమయంలో.. 2024 తర్వాత పవన్ కల్యాణ్‌తో రెండు సినిమాలు తీస్తానని ప్రకటించారు.. అంతే కాదు.. సినిమా పేర్లను కూడా అనౌన్స్ చేశారు. ఒకటి 'జానీ–ఖూనీ'.. మరోటి 'గబ్బర్ సింగ్ –రబ్బర్ సింగ్' అని ప్రకటించారు. ఎందుకంటే 2024 ఎన్నికల తర్వాత పవన్ కల్యాణ్ కు పనేమీ ఉండదు కదా? అందుకే ఆయనతో రెండు సినిమాలో తీస్తానంటూ ఎద్దేవా చేశారు మంత్రి జోగి రమేష్. ఇక, పెడనలో అటెన్షన్ కోసం పవన్ కళ్యాణ్ ప్రయత్నం చేశారని ఆరోపించారు మంత్రి రమేష్.. సినిమా స్టైల్ లో కత్తులు, కటార్లు, రాళ్ళ తో దాడులు అని హడావిడి చేశాడు.. రెండు వేల మందితో దాడులు అన్నాడు. పవన్ సభకు రెండు వేల మంది కూడా రాలేదన్నారు.. అవనిగడ్డ లో పవన్ ఫ్లాప్ షో.. పెడనలో సూపర్ డూపర్ ఫ్లాప్ షో అని వ్యాఖ్యానించారు. జనసేన – టీడీపీ కలయిక వ్యాక్సిన్ కాదు పాయిజన్ అని దుయ్యబట్టారు.. పెడన ప్రజలు శాంతి కాముకులు.. అటువంటి ప్రజల పై ఆరోపణలు చేసినందుకు పవన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.. ఇప్పుడు ఆ సినిమాలను 'జానీ–ఖూనీ'.. 'గబ్బర్ సింగ్ – రబ్బర్ సింగ్' పేర్లతో తీస్తానంటూ ఎద్దేవా చేశారు మంత్రి జోగి రమేష్. ఇక, తనపై ఎవరైనా కామెంట్లు చేసే పవన్ కల్యాణ్.. మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యలకు ఎలా కౌంటర్ ఇస్తారు అనేది ఆసక్తికరంగా మారింది.

## మగాడి విజయం వెనుక స్త్రీ ఉంటుంది

కానీ, ఒక స్త్రీ విజయం వెనుక స్త్రీనే ఉంటుంది

మహిళా పక్షపాతి సీఎం వైఎస్ జగన్

మహిళ సాధికారత సమావేశంలో మంత్రి ఆర్కే రోజా

**అమరావతి, అక్టోబర్ 5 (శ్రీచక్ర) :**
ఒక మగాడి విజయం వెనుక స్త్రీ ఉంటుంది.. కానీ, స్త్రీ విజయం వెనుక ఒక స్త్రీ నే ఉంటుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు మంత్రి ఆర్కే రోజా.. పద్మావతి మహిళా యూనివర్సిటీ మహిళ సాధికారత సమావేశంలో పాల్గొన్న ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహిళా పక్షపాతి సీఎం వైఎస్ జగన్ అన్నారు. చరిత్రలో ఎవరు చేయని విధంగా మహిళల కోసం కృషి చేస్తున్నారని.. లక్షలాది మహిళల అకౌంట్స్‌లో నేరుగా కోట్లాది రూపాయల డబ్బులు వేస్తున్నారని ప్రశంసలు కురిపించారు. పాలు ఇచ్చే స్థాయి నుండి పాలించే స్థాయికి దేశంలో మహిళలు ఎదిగారు.. 33 శాతం రిజర్వేషన్ల ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. రిజర్వేషన్ల ఇవ్వకుండానే ప్రపంచంలో ఎన్నో విజయాలు సాధించిన ఘనత మహిళలది.. విద్యా, సినిమా, రాజకీయాలు ఎక్కడైనా సరే.. మహిళలను వెనక్కి తరిమేసిలా ప్రయత్నం చేస్తుంటారని.. మనం చేస్తున్న పని తప్పా, ఒప్పా అని మనకు తెలుస్తే చాలు.. మహిళలు విమర్శలకు భయపడి పారిపోకూడదు.. పోరాటం మాత్రమే చేయాలని పిలుపునిచ్చారు. లింగ వివక్షత అనేది సమాజంలో ఉండకూడదు.. కొత్త జనరేషన్, యువతరం దానిని మార్చాలని కోరారు మంత్రి రోజా.. సినిమా వాళ్లు బ్లూ ఫిలింలు చేస్తారని ఒక పనికి మాలిన యదవ మాట్లాడు.. మనం చేస్తున్న పని తప్పా? కాదా? అని మనకు తెలిస్తే చాలు.. మన మనసాక్షికి తెలిస్తే చాలు.. ఎవరో ఏదో తిట్టారని భయపడి వెనక్కి అడుగు వేయకుండా ముందుకే వెళ్లాలన్నారు. మహిళల కోసం ఎంతో పోరాటం చేశాను.. ఉద్యమాలు చేశానని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు మంత్రి ఆర్కే రోజా.



## న్యూస్‌క్లిక్‌పై దాడులు ఆందోళనకరమన్న సమితి




**జెనీవా, అక్టోబర్5 (శ్రీచక్ర) :**
భారతదేశంలో మీడియా స్వేచ్ఛపై జరుగుతున్న దాడి, జర్నలిస్టుల నిర్బంధం పట్ల ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషనర్ కార్యాలయం బుధవారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. 'దాడులు, అరెస్టులు, నిర్బంధాలు, జప్తులు జరుగుతున్నట్లు వచ్చిన వార్తలు మమ్మల్ని ఎంతగానో బాధించాయని ఐరాస మానవ హక్కుల కమిషనర్ పేర్కొన్నారు. మంగళవారం న్యూస్‌క్లిక్‌పై జరిగిన దాడులపై స్పందిస్తూ జర్నలిస్టుల భావ ప్రకటనా స్వేచ్ఛను గౌరవించాలని, వైర్‌తో ఆయన అన్నారు. న్యూస్‌క్లిక్‌లో పని చేస్తున్న అనేక మంది వ్యక్తులను నిర్బంధించడం దిగ్భ్రాంతిని కలిగించిందని జెనీవాలోని మీడియా విశ్లేషకులొకరు తెలిపారు. ఈ సమయంలో పోలీసులు డజన్ల కొద్దీ జర్నలిస్టుల ఇ–ఎలక్ట్రానిక్ పరికరాలను – ల్యాప్‌టాప్‌లు, టెలిఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం భారతదేశంలో సర్వసాధారణంగా అనిపించింది. పైగా, జర్నలిస్టులను టెర్రరిస్టులుగా పరిగణించడం వంటి ఆరోపించిన క్రూరమైన చట్టాల కింద వారిపై అభియోగాలు మోపడం, 'ప్రజాస్వామ్యానికి తల్లి' అని గర్వించుకునే భారతదేశానికి శ్రేయస్కరం కాదని విశ్లేషకులు వ్యాఖ్యానించారు.

## బాబు అరెస్టులో కేంద్రం హస్తం ఉందో లేదో తెలియదు

అనవసరంగా ఎవరిపైనా మేము నిందలు వేయలేం

అరెస్టుపై తప్పకుండా కేంద్రాన్ని కలుస్తా

హిందుపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

**అమరావతి, అక్టోబర్ 5 (శ్రీచక్ర) :**
బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరితో టచ్‌లో ఉన్నామని హిందుపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వెల్లడించారు. చంద్రబాబు అరెస్టులో కేంద్రం హస్తం ఉందో లేదో తెలియదని పేర్కొన్నారు. అనవసరంగా ఎవరిపైనా మేము నిందలు వేయలేమని బాలకృష్ణ తెలిపారు. చంద్రబాబు అరెస్టుపై తాను తప్పకుండా కేంద్రాన్ని కలుస్తానని చెప్పారు. సినిమా వాళ్లు స్పందించకపోయినా పట్టించుకోనని.. జూనియర్ ఎన్టీఆర్ స్పందించకపోయినా.. ఐ డోంట్ కేర్ అన్నారు. ఇక్కడ ప్రజా సంక్షేమం గాలికి వదిలి.. ప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెట్టే రాజకీయం కొనసాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 17ఏ సెక్షన్ పాటించకుండా చంద్రబాబును ఎలా అరెస్ట్ చేస్తారంటూ ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్ట్ విషయంలో కేంద్రం హస్తం ఉందో లేదో తనకు అవగాహన లేదని తెలిపిన ఆయన... అనవసరంగా ఎవరిపైనా తాము నిందలు వేయమని వెల్లడించారు. కేంద్రం కల్పించుకోవాల్సిన సమయంలో... వారు మాట్లాడకపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు తెలిపారు. బీజేపీ అధ్యక్షురాలిగా ఉన్న తన అక్క పురందేశ్వరితో టచ్‌లో ఉన్నామని బాలకృష్ణ వెల్లడించారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ అంశంపై తప్పకుండా కేంద్రాన్ని కలుస్తానని తెలిపారు. సినిమా వాళ్లు స్పందించక పోవడంపై తాను పట్టించుకోనని.. ఎన్టీఆర్ స్పందించకపోతే ఐ డోంట్ కేర్ అన్నారు. త్వరలో తెలంగాణలో ఎన్నికలు ఉన్నాయని... ఇప్పుడు తన తండ్రి ఎన్టీఆర్ జపం మొదలుపెట్టారని బాలకృష్ణ తెలిపారు. ఈ ఎన్నికల నేపథ్యంలో ఏపీలో జరిగిన పరిణామాలు, చంద్రబాబు హయాంలో చేసిన తెలంగాణ అభివృద్ధి కలిసి వస్తుందని వెల్లడించారు. చంద్రబాబు నిజాయితీ గురించి ప్రతిఒక్కరికీ తెలుసన్నారు. రాజకీయ కక్షతోనే ఆయనపై అబద్ధపు కేసులు పెట్టారని బాలకృష్ణ మండిపడ్డారు. చంద్రబాబును రిమాండ్‌లోకి తీసుకున్న అనంతరం సెక్షన్‌లు చెబుతున్నారని బాలకృష్ణ ఎద్దేవా చేశారు. చంద్రబాబు అరెస్ట్ ను ప్రతిఒక్కరూ ఖండిస్తున్నారని వెల్లడించారు. కానీ, తెలంగాణలో 3 రోజుల నుంచి చంద్రాబాబు అరెస్ట్‌ను ఖండిస్తున్నారని.. కేవలం ఓట్ల కోసమే ఇక్కడ ఎన్టీఆర్ జపం చేస్తున్నారంటూ బాలకృష్ణ ఆరోపించారు. తెలంగాణలో టీడీపీ ఇంతకాలం అజ్ఞాతంలో ఉందని.. ఇకపై టీటీడీపీలో మళ్లీ చైతన్యం వస్తోందని పేర్కొన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం కాకుండా... తెలుగు వారి గౌరవం కోసం పని చేద్దామంటూ బాలకృష్ణ పిలుపునిచ్చారు. తమ పార్టీ కేసులు, అరెస్టులకు భయపడదని, తమకు న్యాయవ్యవస్థపై తమకు నమ్మకం ఉందని బాలకృష్ణ వెల్లడించారు. అక్రమ అరెస్టులపై ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటామని పేర్కొన్నారు. ఐటీ ఉద్యోగులు హైదరాబాద్‌లో ఉద్రిక్తత సృష్టిస్తున్నారని.. అనడం సరి కాదన్న ఆయన.. తెలంగాణ ఎన్నికల్లో పూర్తి స్థాయిలో పోరాడాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో టీడీపీ జెండా రెపరెపలాడుతుందని బాలకృష్ణ తెలిపారు. తెలంగాణలో అంతా మసిపూసి మారేడుకాయ చేస్తున్నారని విమర్శలు గుప్పించారు.

## ఇటలీలో ఘోర రోడ్డు ప్రమాదం

**సార్డీనియా,అక్టోబర్ 5(శ్రీచక్ర) :**
ఇటలీలో నిర్వహించిన లగ్జరీ కార్ల పరేడ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలీవుడ్ నటి గాయత్రీ జోషి, ఆమె భర్త వికాస్ ఒబెరాయ్ తీవ్రంగా గాయపడ్డారు. షారుక్‌ఖాన్ చిత్రం 'స్వదేశ్'లో గాయత్రీ జోషి కథానాయికగా నటించారు. విహార యాత్ర నిమిత్తం భర్తతో కలిసి ఆమె ఇటలీలోని సార్డీనియాకు వెళ్లారు. అక్కడ జరుగుతున్న లగ్జరీ కార్ల పరేడ్‌లో పాల్గొన్న వీరు తెవులాదా నుంచి ఓల్బియాకు వెళుతున్న క్రమంలో రోడ్డుప్రమాదం జరిగింది. గాయత్రీ దంపతులు ప్రయాణిస్తున్న లంబోర్గిని కారు అదుపుతప్పి పక్కన ఉన్న ఫెరారీ కారును, వ్యాన్‌ను ఢీకొంది.

## 31 డ్రోన్లను నేలకూల్చిన రష్యా

**మాస్కో, అక్టోబర్5 (శ్రీచక్ర) :**
ఉక్రెయిన్ డ్రోన్ల దాడిని తిప్పికొట్టామని రష్యా పేర్కొంది. తమ సరిహద్దు ప్రాంతాలకు కీవ్ పంపిన 31 డ్రోన్లను.. తమ గగనతల రక్షణ వ్యవస్థ నేలకూల్చిందని తెలిపింది. యుద్ధం ప్రారంభమైన తర్వాత తమ సరిహద్దులపై ఉక్రెయిన్ చేసిన అతి పెద్ద దాడి ఇదేనని చెప్పింది. మరోవైపు ఫ్రాన్స్‌కు పారిపోయిన రష్యా పాత్రికేయురాలు మరీనా ఒవస్యానికోవాకు మాస్కో న్యాయస్థానం బుధవారం ఎనిమిదిన్నరేళ్ల జైలు శిక్ష విధించింది. రష్యా అధికారిక ఛానల్ వన్‌లో పనిచేసిన మరీనా.. ఉక్రెయిన్‌పై పుతిన్ చేపట్టిన సైనిక చర్యకు వ్యతిరేకంగా లైవ్ టీవీలోనే ప్లకార్డు చూపించి సంచలనం సృష్టించారు. పుతిన్‌కు వ్యతిరేకంగా జరిగిన ర్యాలీల్లోనూ పాల్గొన్నారు.

# బీజేపీకి దూరం అవుతున్న పార్టీలు !

భారతీయ జనతాపార్టీతో తెగదెంపులు చేసుకుంటున్నట్టు, ఎన్‌డిఎ నుంచి వైదొలుగుతున్నట్టు అన్నాడీఎంకె ఇటీవలే అధికారికంగా ప్రకటించింది. నిజానికి అన్నాడిఎంకెతో అంటకాగినందుకు తమిళనాడుకు బిజెపి ఒరగబెట్టిందేమీ లేదు. అలాగే అప్రయత్నంగానే ఆంధ్రప్రదేశ్‌లో పవన్ కళ్యాణ్ కూడా ఎన్డీఎ కన్నా టిడిపితో కలసి ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ రెండు పరిణామాలు దక్షిణాదిలో ఎదగాలనుకుంటున్న ఆ పార్టీకి ఎదురుదెబ్బగానే భావించాలి. ఎందుకంటే ఎపిలో జగన్ అక్రమాలపై బిజెపి నోరు మెదపడం లేదు. పవన్ కళ్యాణ్ గతంలో నేరుగా ప్రధాని మోడీని కలిసినా పెద్దగా ప్రయోజనం దక్కలేదు. ఈ క్రమంలో ఎన్డీఎతో కలసి వెళ్లడం కన్నా..టిడిపితో కలసి కొట్లాడడం మేలని భావించి ఉండవచ్చు. ఉత్తరాదిలో కూడా కొన్ని పార్టీలు ఇలాంటి నిర్ణయాలే తీసుకున్నాయి. ఎందుకంటే బిజెపితో అంటకాగడం వల్ల పార్టీకి గాని, ఆ రాష్ట్రానికి గానీ ఒనగూరే ప్రయోజనం సున్నా. ఇకపోతే తెలంగాణలో కూడా బిజెపితో అంటకాగిన బిఆర్ఎస్ తన నిర్ణయాన్ని మార్చుకుని బిజెపికి వ్యతిరేక పార్టీగా నిలిచింది. అయినా ఎన్డీఎలో చేరడానికి కెసిఆర్ సుముఖత చూపినా..తానే వద్దన్నానని ప్రధాని మోడీ నిజామాబాద్ సభలో చెప్పుకొచ్చారు. ఎన్డీఎతో అంటకాగిన సమయంలో లేదా..దూరంగా ఉండడం వల్ల బిఆర్ఎస్‌కు తెలంగాణకు ఒనగూరిందేమీ లేదు. కేంద్రంలోని బిజెపితో ప్రయోజనం కానరాకనే ఒక్కో పార్టీ దూరం అవుతున్నాయి. గతంలో ఎన్డీఎ కన్వీనర్‌గా ఉన్న చంద్రబాబు అక్రమంగా అరెస్ట్ అయినా ఆయన గురించి పట్టించుకోవడం లేదు. సరికదా..చంద్రబాబు పతనం కోరుకుంటున్నారన్న వార్తలు గుప్పుమన్నాయి. ఈ క్రమంలో తమిళనాడుకు చెందిన ఎఐడిఎంకె కూడా ఇలాగే ఆలోచించి ఎన్డీఎ నుంచి బయటకు వచ్చి ఉంటుంది. బిజెపితో ఉండడం వల్ల తమిళనాట ఆ పార్టీకి నష్టమే తప్ప లాభం లేదు. చెన్నైలోని పార్టీ కార్యాలయంలో తమ ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా శాఖల అధ్యక్షులతో సహా అందరూ హాజరైన విస్తృత సమావేశంలో, ఈ తీర్మానాన్ని పార్టీ ఏకకంఠంతో ఆమోదించింది. ప్రకటన వెలువడగానే పార్టీ కార్యకర్తలంతా టపాసులు పేల్చి, డాన్సులు చేసి సంబరాలు చేసుకున్నారు. బిజెపితో ఎంతో సాన్నిహిత్యం ఉన్నా ఏకంగా అది చెదిరిపోవడం కచ్చితంగా ఆశ్చర్యం కలిగించేదే. బీజేపీ తమిళనాడు శాఖ అధ్యక్షుడు చేస్తున్న ప్రకటనలు కారణంగా అన్నాడీఎంకె ఎన్డీఎకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. అన్నాదురై, జయలలిత సహా ఎవరినీ విడిచి పెట్టకుండా అన్నామలై చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలు తమను ఈ నిర్ణయానికి పురిగొల్పినట్టు పార్టీ నేతలు చెబుతున్నారు. అన్నామలైకి ముకుతాడువేయమని, ఆయన స్థానంలో మరొకరిని నియమించమని ఎఐడిఎంకు నాయకులంతా కోరితే, అన్నామలై కారణంగానే తమిళనాడులో బీజేపీ బలపడిందని, మార్చేది లేదని బీజేపీ అధిష్ఠానం తేల్చేసింది. పదవిలోకి వచ్చినప్పటినుంచీ అన్నామలై అదేరీతిన మాట్లాడుతున్న ప్పటికీ, ఇంతకాలమూ భరిస్తూ వచ్చిన అన్నాడీఎంకె సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ నిర్ణయం తీసుకుంది. నిజానికి దక్షిణాదిలో బలపడాలన్న లక్షణం ఎక్కడా బిజెపిలో కానరావడం లేదు. తెలంగాణ, ఎపిల్లో అనుసరిస్తున్న విధానాలు పార్టీని ప్రజలకు దూరం చేస్తోంది. బీజేపీని, దాని సిద్ధాంతాన్ని, విధానాలను వ్యతిరేకిస్తున్న వారు సైతం జతకట్టి మోసపోయారు. తమిళనాట దశాబ్దాల చరిత్ర ఉన్న ఓ ప్రాంతీయ పార్టీ ఒక చిన్నస్థాయి వ్యక్తిని దుష్టశక్తిగా చిత్రీకరిస్తూ కూటమినుంచి వైదొలగడం కేవలం యాదృచ్ఛికంగా భావించరాదు. తమిళనాడులో ఏమి జరుగుతోందో, తమ రాష్ట్రశాఖ అధ్యక్షుడు ఏ విధంగా వ్యవహరిస్తున్నారో బీజేపీ పెద్దలకు తెలియకుండా ఉండదు. అలాగే ఎపిలో ఏం జరుగుతుందో కూడా తెలియంది కాదు. తెలంగాణలో ఎలా ముందుకు వెళ్లలేక చతికిల పడ్డారో తెలియంది కాదు. ఇవన్నీ కూడా దాయిపెట్టలేం. అన్నాడీఎంకే పోయినపక్షంలో మరింత ప్రయోజనం ఉంటుందని, తృతీయశక్తిగా ఇంకా బలపడవచ్చునని తమిళనాడు బీజేపీ పెద్దలూ భావించివుండవచ్చు. జయలలిత మరణం తరవాత ఎఐడిఎంకెతో ఎన్నికల పొత్తు, రెండు గ్రూపులూ ఒక్కటై శశికళను పార్టీనుంచి సస్పెండ్‌చేయడం వంటివి తెలిసినవే. సుదీర్ఘకాలం న్యాయస్థానాల్లోనూ, ఎన్నికల సంఘంలోనూ కొనసాగిన ఈపీఎస్–ఓపీఎస్ యుద్ధంలో అంతిమంగా పళనిస్వామి నిలదొక్కుకున్నా, బీజేపీ నడిపిన ఈ జగన్నాటకంతో జయలలితపార్టీ క్రమంగా బలహీనపడుతూవచ్చి లోక్‌సభ ఎన్నికల్లో చావుదెబ్బతిని, అనంతరం అసెంబ్లీ ఎన్నికల్లో పూర్తిగా అధికారాన్ని కోల్పోవలసి వచ్చింది. ఆ తరువాత జరిగిన వివిధ ఉప ఎన్నికల్లోనూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అధికార డీఎంకెకు ధీటుగా నిలవలేకపోయింది. బీజేపీతో స్నేహం తన సైద్ధాంతిక మూలాలను, ఓటుబ్యాంకును దెబ్బతీస్తున్నదని వారు ఆలస్యంగా గుర్తించారు. ఆలస్యంగా అయినా మేల్కొని తమ జూలు విదిలించారు. ఎపిలో కూడా జనసేన అలాంటి నిర్ణయమే తీసుకున్నట్లుగానే భావిస్తోంది. స్నేహం కొనసాగించాలనుకున్నప్పుడు పరస్పర ప్రయోజనాలు కూడా ముఖ్యం. ఈ సిద్ధాంతాన్ని బిజెపి పాటించడం లేదని తెలుసుకోవచ్చు. ఇలాగే సాగితే అనేక పార్టీలు ఎన్‌డిఎ నుంచి వైదొలగవచ్చు. స్నేహం అర్థం గుర్తించి, అందుకు తగ్గట్లుగా రాష్ట్రాల ప్రయోజానాలు కాపాడకపోతే ఏ పార్టీ అయినా దూరంకాక తప్పదు. ఇలా ఎన్డీఎ బలహీనపడితే అది బిజెపికి దెబ్బగా భావించాలి.

## మొదలైన క్రికెట్ ఫీవర్

- వన్డే క్రికెట్ ప్రపంచ కప్ టోర్నీ ఆరంభం

**ముంబై,అక్టోబర్5(శ్రీచక్ర) :**



ప్రపంచ కప్ 2023 ప్రారంభానికి అడుగుపడింది. ఇంగ్లాండ్, న్యూజిలాండ్ మ్యాచ్‌తో నగారా మోగిందనే చెప్పాలి. దీంతో ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ఫీవర్ పట్టుకుందనే చెప్పాలి. అభిమానులు ఇక టీవిలకు అతుక్కుపోనున్నారు. వన్డే ప్రపంచకప్‌లో ఇది 13వ ఎడిషన్. భారత్‌లో నిర్వహిస్తున్న ఈ టోర్నీ వివిధ నగరాల్లోని 10 స్టేడియాల్లో జరగనుంది. ఈసారి ప్రపంచకప్‌లో 10 జట్లు పాల్గొంటున్నాయి. వీటిలో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇంగ్లాండ్, నెదర్లాండ్స్ జట్లు ఉన్నాయి. ప్రపంచకప్‌లో మొత్తం 48 మ్యాచ్‌లు జరగనున్నాయి. ముందుగా రౌండ్ రాబిన్ మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ దశలో ఒక జట్టు మిగిలిన తొమ్మిది జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. అత్యధిక పాయింట్లు సాధించిన మొదటి నాలుగు జట్లు సెమ్గి÷నైల్‌కు చేరుకుంటాయి. రెండు సెమ్గి ÷నైల్ మ్యాచ్‌ల తర్వాత ÷నైల్ మ్యాచ్ ఆడనుంది. ప్రపంచకప్ మ్యాచ్‌లు అక్టోబర్ 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఫైనల్ మ్యాచ్ నవంబర్ 19వ తేదీన జరగనుంది. మొత్తం 46 రోజుల పాటు ఈ టోర్నీ కొనసాగనుంది. అన్ని మ్యాచ్‌లకు రెండు సమయాలను నిర్ణయించారు. డే మ్యాచ్‌లు ఉదయం 10.30 గంటలకు, డే అండ్ నైట్ మ్యాచ్‌లు మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమవుతాయి. భారతదేశంలోని 10 నగరాల్లో మ్యాచ్‌లు నిర్వహించబడతాయి. వీటిలో అహ్మదాబాద్, ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, లక్నో, పూణెళి, బెంగళూరు, హైదరాబాద్, ధర్మశాల నగరాలు ఉన్నాయి. ప్రపంచ కప్ 2023 మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారాన్ని డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో చూడవచ్చు. మొబైల్ యాప్ ద్వారా ఉచితంగా స్ట్రీమ్ చేసే అవకాశం కూడా ఉంటుంది. స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానెళ్లలో టీవీలో మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారాన్ని చూడవచ్చు. సెమ్గి ÷నైల్, ÷నైల్ మ్యాచ్‌లకు రిజర్వ్ డే ఉంది. రిజర్వ్ డేస్ మ్యాచ్ షెడ్యూల్ అయిన తేదీ తర్వాత రోజు ఉంటాయి. గత ప్రపంచకప్‌ల కంటే ఈ ప్రపంచకప్‌లో జట్ల సంఖ్య చాలా తక్కువగా ఉంది. మొదటి రెండు ప్రపంచకప్‌లు గెలిచిన వెస్టిండీస్ జట్టు ఈసారి ప్రపంచకప్‌లో భాగం కాకపోవడం అతిపెద్ద విషాదం. విండీస్ జట్టు ఈసారి ప్రపంచకప్ టోర్నీకి అర్హత సాధించలేక పోయింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ జరగనుంది. కాగా సెమి ÷నైల్ మ్యాచ్‌లు ముంబైలోని వాంఖడే స్టేడియం, కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతాయి. పాక్, భారత్ మధ్య తొలి మ్యాచ్ అక్టోబర్ 14వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభం అవుతుంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. వన్డే ప్రపంచకప్‌కు భారత్ ఒంటరిగా ఆతిథ్యమివ్వడం ఇదే తొలిసారి. గతంలో 1987, 1996, 2011లో దక్షిణాసియా దేశాలతో కలిసి భారత్ సంయుక్తంగా ప్రపంచకప్‌ను నిర్వహించింది.

# నిరంతర విద్యుత్ మా నినాదం

అదే నినాదంతో రేపటి ఎన్నికల్లో నిలదీస్తాం

మంత్రి వేముల ప్రశాంతరెడ్డి సవాల్

**నిజామాబాద్, అక్టోబర్5(శ్రీచక్ర) :**

రాబోయే ఎన్నికల్లో తాము కరెంట్ గురించే ప్రధానంగా ప్రస్తావిస్తామని, దీనిపై కాంగ్రెస్, బిజెపిలు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉండాలని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సవాల్ చేశారు. బిజెపి,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో విద్యుత్ సరఫరా తెలంగాణలో ఇస్తున్న నిరంతర విద్యుత్ పై చర్చకు రావాలన్నారు. కరెంట్ గురించి మాట్లాడడానికి కాంగ్రెస్ నాయకులకు సిగ్గు ఉండాలని ధ్వజమెత్తారు. దేశంలో రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని మంత్రి స్పష్టం చేశారు. రరెండు సార్లు కేసీఆర్‌ను ఆశీర్వదించి, ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రాన్ని నడుపమని అవకాశం ఇచ్చారని తెలిపారు. మళ్లీ ఎలక్షన్లు వస్తున్నాయి. ఈ తొమ్మిదిన రేండ్లలో ఏం చేశామో.. మళ్లా ఎందుకు ఓటేయాలని కోరుతున్నామో.. చెప్పడానికి వచ్చాం. మేం చేసింది, చెప్పింది నిజమైతే క ఓట్లు వేయండి. ఒక వేళ మేం చెప్పింది తప్పయితే ఓట్లు వేయకండని ఆయన అన్నారు. తాము చేసినవే చెబుతున్నామని, చెప్పినవాటికన్నా ఓ రెండు ఎక్కువే చేశామని అన్నారు. బిజెపి నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 2014లో కరెంట్, తాగు, సాగునీటి పరిస్థితి ఎట్ల ఉండే. ఇప్పుడు ఎట్ల ఉందో ఆలోచించాలని అన్నారు. .2014కు ముందు ఎలా ఉంటే ఇప్పుడు ఎలా ఉందో ప్రజ లు గుర్తించాలని అన్నారు. కొత్త జల్లాలు ఏర్పడ్డ తరవాత మన కలెక్టరేట్లు ఉన్నట్లు.. ఇతర రాష్ట్రాల్లో సెక్రటేరియట్లు కూడా లేవని వేముల తెలిపారు. 2014కు ముం దు తాగునీటి కోసం ఎన్నో ఇబ్బందులు ఉండేవని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ రాకముందు ఎండాకాలం వచ్చిందంటే ఎక్కడపడితే అక్కడ కుండలు, బిందెలతో ధర్నాలు జరిగేవని అన్నారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నాం. పదేండ్ల కింద 10 గంటలు కరెంట్ పోతే అడిగినోళ్లు లేరు. ఇప్పుడు 10 నిమిషాలు కరెంట్ పోతే ఆగమైపోతున్నారు. 28 రాష్ట్రాల్లో రైతులకు 24 గంటలు ఉచితంగా కరెంట్ ఇవ్వడం లేదు. కేవలం కేసీఆర్ మాత్రమే ఉచిత కరెంట్ ఇస్తున్నారు. ఎక్కడ ఉన్నది కరెంట్ మాకు కనబడుతలేదు అని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. ఏ ఊరికి పోతరో పోండి. ఏ ట్రెంకు పోతరో పోండి. వరుసగా నిలబడి గట్టిగా కరెంట్ తీగలను పట్టుకోండి.. కరెంట్ వస్తుందో లేదో తేలిపోతుందన్నారు. రోజుకు 6 గంటల కరెంటని చెప్పి.. ఏనాడూ ఆరు గంటలు ఇవ్వలేదు. మూడు గంటలు ఒకసారి, మరోసారి మూడు గంటల కరెంట్ ఇచ్చేవారు. ఎరువులు, విత్తనాల కోసం పోలీసు స్టేషన్లు, దుకాణాల ముందు చెప్పుల లైన్లు దర్శనమిచ్చేవి. ఇవాళ కడుపు నిండా కరెంట్ ఇస్తున్నారు కేసీఆర్. ఇదే ప్రధాన అంశంగా ప్రజలను ఓట్లు అడుగతామని అన్నారు.

## రసాయన శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ పురస్కారం

**స్టాక్‌హోం, అక్టోబర్ 5(శ్రీచక్ర) :**

వివిధ రంగాలలో ప్రజ్ఞావంతులకు నోబెల్ పురస్కారాలను అందించడం సంప్రదాయంగా వస్తోంది. 2023 సంవత్సరానికిగాను రసాయన శాస్త్రంలో ముగ్గురు శాస్త్రవేత్తలను ఈ నోబెల్ వరించింది. రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ బుధవారం ఈ విషయం ప్రకటించింది. క్వాంటం చుక్కల ఆవిష్కరణ, సంశ్లేషణకు గాను మౌంగి జి. బావెండి, లూయిస్ ఇ. బ్రస్, అలెక్సీ ఐ. ఎకిమోవ్‌లకు నోబెల్ ప్రైజ్ బహుకరించింది. క్వాంటమ్ డాట్స్ అనేవి చాలా సూక్ష్మమైన నానోపార్టికల్స్. నానోటెక్నాలజీలో ఈ క్వాంటమ్ డాట్స్‌ను ప్రస్తుతం టెలివిజన్‌లు, ఎల్‌ఈడీ దీపాలతో పాటు అనేక పరికరాల్లో ఉపయోగిస్తున్నాము. అంతేకాకుండా ఇవి కణితి కణజాలాన్ని తొలగించినప్పుడు సర్జన్‌లకు కూడా ఇవి మార్గనిర్దేశర చేయగలవు. విభిన్న రంగాల్లోని ప్రతిభావంతులకు నోబెల్ అవార్డులను ప్రకటించే ప్రక్రియ సోమవారం ప్రారంభం కాగా మొదట వైద్య రంగంలోని అవార్డు గ్రహీతలను ప్రకటించింది కమిటీ. నిన్న భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతికి ఎంపికైన శాస్త్రవేత్తలు పేర్లను ప్రకటించారు. కాగా నేడు రసాయన శాస్త్రంలో ఈ ఏడాది ముగ్గురు శాస్త్రవేత్తలకు సంయుక్తంగా ఈ అవార్డును ప్రకటించడం విశేషం. నోబెల్ బహుమతుల విజేతలను ప్రకటించే క్రమంలో ఇప్పటికే వైద్య, భౌతిక రంగంలోని అవార్డు గ్రహీతలను ప్రకటించిన కమిటీ బుధవారం రసాయన శాస్త్రం, గురువారం సాహిత్యం, శుక్రవారం నోబెల్ శాంతి రంగాల్లో బహుమతుల విజేతలను ప్రకటించనుంది. చివరిగా ఈ నెల 9న అర్థశాస్త్రంలో విజేతను ప్రకటించనుంది జ్యూరీ. నోబెల్ విజేతలకు డిసెంబర్ 10న బహుమతులను ప్రదానం చేస్తారు. గత ఏడాది నోబెల్ గ్రహీతలకు 10 మిలియన్ల స్వీడిష్ క్రోనర్లు అందజేశారు. ఈసారి ఆ బహుమతిని మరింత పెంచుతూ 11 మిలియన్ల క్రోనర్లు ఇవ్వనున్నారు.

## భారత్‌లో మీడియా స్వేచ్ఛపై అమెరికా కీలక వ్యాఖ్యలు

**వాషింగ్టన్, అక్టోబర్5 (శ్రీచక్ర) :**

భారత్‌కు చెందిన ఆన్‌లైన్ న్యూస్ పోర్టల్ 'న్యూస్‌క్లిక్ ' ఆఫీసులు, ఆ సంస్థ జర్నలిస్టుల నివాసాల్లో ఢిల్లీ పోలీసులు పెద్ద ఎత్తున సోదాలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ తనిఖీలపై తాజాగా అమెరికా స్పందించింది. ఆ మీడియా సంస్థకు చైనాతో సంబంధాలున్నంటూ వచ్చిన కథనాలను తాము చూశామని అమెరికా సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. అయితే, ఈ ఆరోపణల వాస్తవికతపై తాము ఇప్పుడే స్పందించలేమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియా స్వేచ్ఛపై కీలక వ్యాఖ్యలు చేశారు. పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాతో ఆ మీడియా అవుట్‌లెట్‌కు సంబంధాలున్నాయంటూ వచ్చిన వార్తలను మేమూ చూశాం. కానీ, ఆ ఆరోపణల వాస్తవమా? కాదా? అన్నదానిపై స్పందించలేం' అని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి వేదాంత్ పటేల్ విలేకరులతో అన్నారు. అయితే.. శక్తిమంతమైన, స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్యంలో మీడియా చేపడుతున్న బలమైన పాత్రకు తాము మద్దతిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత్‌తో పాటు పలు దేశాల ప్రభుత్వాల వద్ద అమెరికా ఇలాంటి అంశాలను లేవనెత్తింది. దౌత్యపరమైన చర్చల్లో వీటిని ప్రస్తావించింది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో భావ వ్యక్తీకరణ స్వేచ్ఛతో పాటు జర్నలిస్టుల హక్కులను గౌరవించడం ఎంత అవసరమో గుర్తుంచుకోవాలని భారత్ సహా ఇతర దేశాలను కోరాం' అని వేదాంత్ పటేల్ వెల్లడించారు. న్యూస్ క్లిక్ కు చైనా నుంచి కోట్ల రూపాయల నిధులు అందుతున్నాయంటూ ఈ ఏడాది ఆగస్టులో న్యూయార్క్ టైమ్స్ సహా పలు అమెరికా పత్రికలు కథనాలు ప్రచురించాయి. అమెరికా కోటీశ్వరుడు నెవిల్లే రాయ్ సింగం, ఆయనకు చెందిన న్యూస్ క్లిక్.. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ చైనాకు చెందిన ప్రమాదకరమైన సాధనాలని పేర్కొన్నాయి. ఇటీవల దీనిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు నమోదుచేసి సోదాలు నిర్వహించింది. కొన్ని ఆస్తులను కూడా జప్తు చేసింది. ఈడీ సమాచారంతో ఉపా చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే మంగళవారం ఢిల్లీ సహా పలు ప్రాంతాల్లో న్యూస్‌క్లిక్ ఆఫీసులు, ఆ సంస్థ జర్నలిస్టుల ఇళ్లల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. వారి మొబైళ్లు, లాప్‌టాప్‌లు, కంప్యూటర్ల హార్డ్‌డిస్కులు తదితర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

## బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటిశ్రీధర్

**వనపర్తి, అక్టోబర్ 5(శ్రీచక్ర) :**



జిల్లా కేంద్రం ఇంది రాకాలనీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాంగ దసరా పండుగ సంద ర్భంగా మహిళ లకు బతు కమ్మ చీరలు మంజూరు కావడంతో వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మహి ళలకు గురువారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సంప్రదాయం ప్రకారం దసరా పండుగకు మహిళలకు ఇంటికి పెద్ద కొడుకు లాగా మన ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు మహిళలకు చీరలు ఇవ్వడం జరిగిందని వారు అన్నారు. మహిళలు మళ్లీ టిఆర్ఎస్ పార్టీని దివించాలని మంత్రి సింగ్ రెడ్డి నిరంజన్ రెడ్డికి ఓటు వేసే ఆశీర్వదించాలని వారు కోరారు. టిఆర్ఎస్ ప్రభుత్వం లోనే వనపర్తి పట్టణంలో ఉన్న అభివృద్ధి జరిగిందని వారు అన్నారు.

## ఏపీలో ఇక బీజేపీ ఒంటరి పోరాటం తప్పదా

- జనసేనాని వ్యాఖ్యలతో బీజేపీలో ఆందోళన
- బీజేపీని దూరం పెడితే కలవనున్న కమ్యూనిస్టులు

**అమరావతి, అక్టోబర్ 5 (శ్రీచక్ర) :**



ఎపిలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. బిజెపితో కన్నా టిడిపతో పొత్తుకే తమ ప్రాధాన్యం అని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ చెప్పకనే చెప్పి సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో ఎపిలో బిజెపి ఒంటరి పోరాటం చేయక తప్పనిపరిస్థితి ఏర్పడిందనే చెప్పాలి. ఇదే క్రమంలో కమ్యూనిస్టులు దగ్గరయ్యే పరిస్థితులు ఉన్నాయి. 2024 ఎన్నికలకు పరస్పర సహకారం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తనకు ఇబ్బందిగా ఉన్నా భాగస్వామ్య కూటమి ఎన్డీఎ నుంచి బయటకు వచ్చి టీడీపీకి మద్దతు ఇవ్వడం తప్పలేదన్నారు. టీడీపీ అనుభవం, జనసేన పోరాట పటిమ జగన్ ను పాతాళానికి తొక్కేయవచ్చని స్పష్టం చేశారు. టీడీపీ బలహీనమైన పరిస్థితుల్లో ఉన్నపుడు, మీ పార్టీ అనుభవం రాష్ట్రానికి అవసరమని తాను మద్దతు తెలిపినట్లు వెల్లడించారు. అయితే పవన్ పొరపాటున ఈ వ్యాఖ్యలు చేశారా, లేక ఎన్డీఎ నుంచి తప్పుకోనున్నట్లు సంకేతాలు ఇచ్చారా అనే చర్చ మొదలైంది. పవన్ వ్యాఖ్యలతో బిజెపి కూడా ఖంగుతింది. ఏపీలో ఏం జరుగుతుందో ప్రధానికి తెలియదా అని అన్నారు జనసేన అధినేత పవన్ కల్యాణ్. ప్రధానికి తెలిసిన వ్యక్తిని ఇంత ఇబ్బంది పెడితే సామాన్యుడి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. తాను ఎప్పుడు ప్రధానికి కంప్లయింట్ చేయలేదన్నారు. కేసులకు భయపడే వాడినైతే రాజకీయాల్లోకి రానన్నారు. వాలంటీర్లపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకునేది లేదన్న పవన్, నాపై కేసులు పెట్టుకోవచ్చని, ఎక్కడికైనా వస్తానని స్పష్టం చేశారు. తాను ప్రజారాజ్యం యువ విభాగానికి అధ్యక్షుడిగా ఉన్నపుడు, జగన్ రాజకీయాల్లోనే లేడని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోనే వైఎస్ రాజశేఖర్ రెడ్డితోనే గొడవ పెట్టుకున్నానన్న పవన్, ఎవరికి భయపడనని స్పష్టం చేశారు. ఈ క్రమంలో రేపటి ఎన్నికల్లో టిడిపి, జనసేన, లెఫ్ట్ పార్టీలు కలసి పోటీ చేస్తాయన్న సంకేతం వెలువడింది. వచ్చే ఎన్నికల తర్వాత జనసేన–టీడీపీ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఓట్లు వేయించుకునేందుకే, వైసీపీ ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందన్నారు. నిధుల మళ్లింపులో రాష్ట్రానిదే అగ్రస్థానమని కేంద్రం చెప్పిందన్నారు. ఆంధ్రప్రదేశ్ బాగుండాలంటే కులాలను దాటి రాజకీయాలు ఉండాలన్నారు పవనల్ కల్యాణ్. బీసీలను బీసీల చేత, కమ్మ వారిని కమ్మ వారి చేత తిట్టిస్తారని అన్నారు. వైసీపీ వ్యతిరేక ఓటు చీలకుండా జనసేన, టీడీపీ కలిసి పోటీ చేస్తాయని ప్రకటించారు. రాష్ట్ర యువత కూడా కులాలకు అతీతంగా ఆలోచించాలన్న ఆయన, మన మధ్య ఉన్న విభేదాలు పాలసీల వరకే పరిమితం చేసుకోవాలని, రాష్ట్ర ప్రయోజనాలు వచ్చేసరికి మనమంతా ఒక్కటి కావాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్ష నేతలను ఆయా కులాల వారితో తిట్టించడం జగన్ నైజమన్న పవన్ కల్యాణ్, జగన్‌కు ఒంట్లో పావలా దమ్ము లేదన్నారు. సోనియా గాంధీ చూస్తారని భయపడి చాటుగా ప్లకార్డు పట్టుకున్న వ్యక్తి జగన్ అని విమర్శించారు పవన్ కల్యాణ్. కొత్త పాస్ బుక్ కు 10వేలు, రొయ్యల చెరువు ట్రాన్స్ ఫార్మర్ వేయించుకోవాలంటే 2లక్షలు లంచం వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. అది కూడా ఇష్టమొచ్చిన కంపెనీ ట్రాన్స్ ఫార్మర్ వేయించుకుంటే ఒప్పుకోరని అన్నారు. తీర ప్రాంతాలను దోచేశారన్న పవన్ కల్యాణ్, ఇసుక దిబ్బలను తవ్వేశారని ఆరోపించారు. మడ అడవులను ధ్వంసం చేసి, అక్రమంగా రొయ్యల చెరువులు పెట్టుకున్నారని విమర్శించారు. మడ అడవులపై గ్రీన్ ట్రిబ్యునల్ కు వెళ్లి పోరాటం చేస్తున్న జనసైనికులపై పవన్ కల్యాణ్ ప్రశంసలు కురిపించారు. మొత్తంగా వ్యవహారాలు మారుతున్నాయి., స్నేహాలు కూడా మారుతున్నాయి. పవన్ వ్యాఖ్యలతో బిజెపి ఒంటరి కాక తప్పదని అనుకుంటున్నారు.

## అఫ్ఘాన్ శరణార్థులపై పాకిస్తాన్ సంచలన నిర్ణయం

**ఇస్లామాబాద్, అక్టోబర్ 5(శ్రీచక్ర) :**

దాయాది దేశం పాకిస్తాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. తమ దేశంలో ఉన్న అఫ్ఘానిస్థాన్‌కు చెందిన శరణార్థులను వెంటనే పాకిస్తాన్ నుంచి వెళ్లిపోవాలని ఆదేశించింది. లేనిపక్షంలో పాకిస్తాన్ నుంచి వారిని తరిమేస్తామని వార్నింగ్ ఇచ్చింది. అయితే, అఫ్ఘానిస్థాన్ నుంచి పాక్‌కు శరణు కోరి వచ్చిన వారి సంఖ్య దాదాలపు 17లక్షలకు పైగానే ఉన్నట్టు తెలుస్తోంది. వివరాల ప్రకారం.. పాకిస్తాన్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ అనుమతి లేకుండా పాకిస్తాన్‌లోకి వచ్చిన వారు తక్షణమే దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. లేదంటే తరిమివేస్తామని హెచ్చరించింది. అధికారికంగా అనుమతి పొందిన వారిని కూడా పంపించే ప్రయత్నం చేస్తోందని అక్కడి మీడియా కొన్ని కథనాల్లో పేర్కొంది. ఈ క్రమంలో ఇప్పటికే వందల మందిని గుర్తించి, అదుపులోకి తీసుకున్నట్లు పాక్‌లోని ఆఫ్ఘానిస్తాన్ రాయబార కార్యాలయం తెలిపింది. ఇదిలాఉండగా.. 2021లో అఫ్ఘాన్‌ను తాలిబాన్లు ఆక్రమించుకున్న తర్వాత అనేక మంది పాక్‌కు శరణా ర్థులుగా వచ్చారు. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం.. దాదాపు 13లక్షల మంది అఎ÷–గాన్ పౌరులు శరణార్థులుగా రిజిస్టర్ చేసుకున్నారు. మరో 8.8లక్షల మంది శరణార్థులుగా ధ్రువీకరణ పొందారు. మరో 17లక్షల మంది అక్రమంగా తమ దేశంలోకి చొరబడ్డారని పాక్ అంతర్గత వ్యవహారాలశాఖ మంత్రి సర్ఫరాజ్ బుగిటి ఇటీవల పేర్కొన్నారు. వచ్చిన వారంతా నవంబర్ 1నాటికి తమ దేశం విడిచి పోవాలని ఆదేశించారు. లేదంటే భద్రతా బలగాల సహాయంతో వారిని గుర్తించి.. బలవంతంగా బహిష్కరిస్తామన్నారు. నవంబర్ తర్వాత పాస్‌పోర్టు లేదా వీసా లేకుండా దేశంలోకి ఎవరినీ అనుమతించమన్నారు. పాకిస్థాన్ పౌరులు కాకున్నా.. ఐడీ కార్డులున్న వారి జాతీయతను గుర్తించేందుకు డీఎన్‌ఏ టెస్టింగ్‌నూ ఉపయోగిస్తామని ఆయన సంచలన కామెంట్స్ చేశారు.

# ఉచితంగా వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

**పెద్దకడబూరు, అక్టోబర్ 5 (శ్రీచక్ర) :**
గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అన్నారు. గురువారం పెద్దకడబూరు మండలంలోని హనుమాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ పూజారి ఇందిర ఈరన్న ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమాజంలోని అన్ని వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. ఆయా సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా అక్క చెల్లెమ్మల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తున్నారని తెలిపారు. అలాగే పేదలు పట్టణాలకు వెళ్లకుండానే ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం ద్వారా ఇంటి వద్దకే వైద్యులు వచ్చి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు విషయంలో చట్టం తన పని తాను చేస్తుందని, బాబు తప్పు చేశాడు కాబట్టే జైలుకు వెళ్లారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. బాబు తప్పు చేసి జైలుకు వెళితే ఇక్కడి టీడీపీ నేత రోజూ తన కార్యకర్తలను బలవంతంగా మంత్రాలయానికి పిలిపించి డ్యాన్స్ వేయిస్తున్నారని ఎద్దేవా చేశారు. అలాగే ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య సురక్ష యోజన పథకం వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ పథకం కింద 5 లక్షలు ఉచిత వైద్య సేవల కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఉపాధి హామీ పథకం కింద రూ. 40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ. 21.8 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామ సచివాలయ సేవలను, ఆర్బీకే సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన



కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, ఎంపీపీ శ్రీవిద్య, జెడ్పీటీసీ జాము రాజేశ్వరి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, వైసీపీ నాయకులు గజేంద్రరెడ్డి, విజేయేంద్రరెడ్డి, కోతి పెద్దయ్య, యల్లప్ప, ముక్కరన్న, అర్లప్ప, తహసీల్దార్ వీరేంద్ర గౌడ్, ఎంపీడీఓ ప్రభాకర్, ఏఓ వరప్రసాద్, ఎంఈఓ రామమూర్తి, ఈఓఆర్డీ జనార్ధన్, ఏఈ మల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు షాదిక్ బాషా, అయ్యపురెడ్డి, వీఆర్వో విక్రమ్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పోటాపోటీగా ఎమ్మెల్యేకు సన్మానం





**పెద్దకడబూరు, అక్టోబర్ 5 (శ్రీచక్ర) :**
పెద్దకడబూరు మండలంలోని హనుమాపురం గ్రామంలో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని గ్రామంలోని రెండు వైసీపీ వర్గాలైన పూజారి ఈరన్న, కోతి పెద్దయ్యలు పోటాపోటీగా సన్మానించారు. రెండు వర్గాల నేతలు వేర్వేరుగా గజమాలలతో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అలాగే వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డిలను సైతం శాలువా కప్పి పూలమాలలతో వేర్వేరుగా సన్మానించడం గమనార్హం.

# గ్రామంలో ఉన్న లేనట్టు నిర్ధారించి పెన్షన్ తొలగింపు

**శ్రీచక్ర, పామూరులి**
మండలంలోని మోపాడు గ్రామానికి చెందిన మంచికర్లపాటి తిరుపాలు గ్రామంలో నివసిస్తున్న లేనట్టు నిర్ధారించి పెన్షన్ రద్దు చేశారని మంచి కర్లపాటి తిరుపాలు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీరు నాగయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ ఓం ప్రకాష్ లకు అనునిత్యం కలుస్తూ పెన్షన్ గురించి అడుగుతూనే ఉన్నాను. వేలిముద్రలు పడడం లేదు వచ్చే నెలలో ఇస్తామని చెప్పి మూడు నెలల నుండి పెన్షన్ ఇవ్వకుండా దాటవేస్తున్నారు. ఈ విషయమై గురువారము మండల అభివృద్ధి అధికారిని కలిసి నా పెన్షన్ ఏ కారణం చేత తీసివేశారని విన్నవించాను. దానికి నీవు గ్రామంలో ఉండడం లేదు అని వాలంటీర్ నాగయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ ఓం ప్రకాష్ లిఖితపూర్వకంగా తెలియజేశారని అందుకు నీ పెన్షన్ తొలగించడమైనది అని ఆయన సమాధానం ఇచ్చారు. జూలై ఆగస్టు నెలలలో కూడా నా పెన్షన్ రావడం లేదని ఎండిఓ కు విన్నవించాను. గతంలో కూడా నేను బ్రతికి ఉన్న చనిపోయినట్లుగా చిత్రీకరించి నా పెన్షన్ తొలగించారు. నేను ఒంగోలు గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్ కు, దర్శి గ్రీవెన్స్ లో కలెక్టర్ గారిని కలిసి అర్జీలు సమర్పించగా స్పందించిన అధికారులు ఇతను చనిపోలేదు బతికే ఉన్నాడు అని నిర్ధారించి పెన్షన్ మంజూరు చేశారు. నా పెన్షన్ మంజూరు చేయని యెడల సోమవారము గ్రీవెన్స్ లో కలెక్టర్ తో కలిసి



కుట్రపూరిత కారుణ్యంతో నా పెన్షన్ తొలగించారని విన్నవించుకుంటానని తిరుపాలు తెలిపారు.

# భార్య, కూతుళ్లను చంపి కానిస్టేబుల్ ఆత్మహత్య

**కడప, అక్టోబరు 5,శ్రీచక్ర**
ఆంధ్రప్రదేశ్‌లో దారుణం చోటుచేసుకుంది. కడపలోని కోపరేటివ్ కాలనీలో వెంకటేశ్వర్లు అనే కానిస్టేబుల్ భార్య, ఇద్దరు పిల్లలను తుపాకీతో కాల్చి చంపి, సూసైడ్ చేసుకోవడం తీవ్ర కలకలం రేపింది.. కడప నగరంలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో వెంకటేశ్వర్లు కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు బుధవారం రాత్రి తుపాకీతో ఇంటికొచ్చాడు. అనంతరం అర్ధరాత్రి సమయంలో తన కుటుంబాన్ని కాల్చి చంపి.. తాను కూడా కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ఒక్కసారిగాగ్భ్రాంతికి గురిచేసింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కడప నగరంలోని ఎన్జీవో కాలనీలో నివాసం ఉంటున్న రైటర్ వెంకటేశ్వర్లు నిన్న రాత్రి 11గంటల వరకు కడప రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించాడు. అనతంతరం ఇంటికి వస్తూ తన సరెండర్‌లో ఉన్న తుపాకీని ఇంటికి తీసుకొని వచ్చారని కడప డీఎస్పీ షరీఫ్ తెలిపారు. ఈ ఘటన అర్ధరాత్రి సమయంలో జరిగి ఉండవచ్చని పేర్కొన్నారు. వ్యక్తిగత కారణాలతోనే వెంకటేశ్వర్లు ఆత్మహత్య చేసుకున్నారని.. ప్రాథమిక విచారణలో అన్ని తేలుతాయన్నారు. ఆత్మహత్యకు ముందు వెంకటేశ్వర్లు సూసైడ్ నోట్ రాశారని.. ఆత్మహత్యకు గల కారణాలను వివరంగా ప్రస్తావించారని.. విచారణ అనంతరం ఆ విషయాలన్నీ తేలుతాయన్నారు. ముఖ్యంగా రెండో భార్యకు సంబంధించి సూసైడ్ లెటర్‌లో రాసినట్లు డీఎస్పీ స్పష్టం చేశారు. అయితే, వెంకటేశ్వర్లు ఆత్మహత్యకు చేసుకోవడానికి ఉపయోగించిన తుపాకీ ఆయనది కాదని డీఎస్పీ షరీఫ్ తెలిపారు. నిన్న రాత్రి 11 గంటల వరకు పీఎస్‌లో వర్క్ చేసిన ఆయన వస్తూ ఎవరిదో పిస్తోలు తెచ్చుకున్నట్లు చెప్పారు.. విచారణ తర్వాత అన్ని వివరాలను చెబుతామని తెలిపారు.రైటర్ వెంకటేశ్వర్లు తాను చనిపోయే ముందు స్టాంప్ పేపర్లలో తన ఆత్మహత్యకు గల కారణాలను వివరంగా రాశారు. అందులో ముఖ్యంగా తనకు వచ్చే బెనిఫిట్స్ తన రెండో భారీకి చెందాలని.. అలానే తన ఉద్యోగాన్ని రెండో భార్య కుమారుడికి ఇవ్వాలని జిల్లా ఎస్పీకి రాశారు. గత కొంతకాలంగా కుటుంబ కలహాలతో ఇబ్బందులు పడుతున్నట్లు వెంకటేశ్వర్లు సూసైడ్ నోట్‌లో రాసి ఉన్నట్లు పోలీస్ అధికారులు తెలుపుతున్నారు. చనిపోయిన వెంకటేశ్వర్లు.. మొదటి భార్యకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మొదటి అమ్మాయి బీటెక్ చదువుతుండగా.. రెండవ అమ్మాయి పదవ తరగతి చదువుతోంది.రెండో భార్యకు ఒక కుమారుడు ఉన్నాడని ప్రాథమిక విచారణలో తేలినట్లు పోలీసులు తెలిపారు. సూసైడ్ నోట్లో రాసిన విధంగా తన బెనిఫిట్స్ అన్నీ కూడా రెండో భార్యకు వచ్చేలాగా చూడాలని సూసైడ్ నోట్ రాయడంతో పోలీసులు ఆ విషయం పైనా కూడా ఆరాతీస్తున్నారు. రెండో భార్య వల్లే ఈ ఆత్మహత్య జరిగి ఉంటుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. కానిస్టేబుల్ సూసైడ్ సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘట

# ఐఎన్ టీయుసీ జిల్లా కార్యదర్శిగా బొగ్గుల పరమేష్




**పెద్దకడబూరు, అక్టోబర్ 5 (శ్రీచక్ర) :**
ఐఎన్ టీయుసీ జిల్లా కమిటీలో పెద్దకడబూరు గ్రామానికి చెందిన ఇద్దరికి స్థానం లభించింది. గురువారం కర్నూలులో ఐఎన్ టీయుసీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బతకన్న ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎంపిక . పెద్దకడబూరు గ్రామానికి చెందిన బొగ్గుల పరమేష్ ఐఎన్ టీయుసీ జిల్లా కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షులుగా బొగ్గుల జోసఫ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పెద్దకడబూరు మండల అధ్యక్షులుగా దయ్యాల హాజీజ్ ను ఎన్నుకున్నారు. ఇందుకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను జిల్లా అధ్యక్షులు బతకన్న అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుడిసె నరశింహులు, జిల్లా నాయకులు బజారప్ప, ఆనందు, నాగరాజు, తిక్కన్న, మండల నాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలు ఎత్తివేయాలి




**పెద్దకడబూరు, అక్టోబర్ 5 (శ్రీచక్ర) :**
విద్యుత్ కోతలు ఎత్తి వేయాలని గురువారం పెద్దకడబూరులోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం తాలూకా కార్యదర్శి మబ్బు అంజినయ్య మాట్లాడుతూ రైతులకు అందిచాల్సిన 9 గంటల విద్యుత్ సరఫరాలో కోతలు విధించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. వేళా పాళా లేకుండా కోతలు విధించడంతో బోరు బావుల వద్ద రైతులు సాగు చేసిన పంటలు ఎండి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు పగలే 9 గంటలు విద్యుత్ అందిస్తామన్న ప్రభుత్వ ప్రకటన కాగితాలకే పరిమితమయిందని స్పష్టం చేశారు. విద్యుత్ కోతలపై సంబంధిత అధికారులను సంప్రదిస్తే పొత్తనలేని సమాధానం ఇస్తున్నారని దుయ్యబట్టారు. ఒక వైపు విద్యుత్ కోతలు మరోవైపు వర్షాభావ పరిస్థితుల రైతన్నలకు శాపంగా మారిందని అన్నారు. తక్షణమే విద్యుత్ అధికారులు స్పందించి రైతులకు ఇవ్వాల్సిన 9 గంటల విద్యుత్ ను పగలే సరఫరా చేయాలని, లేకపోతే రైతుల తరుపున విద్యుత్ సబ్ స్టేషన్ ను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేష్, తలారి బాబు, అయ్యప్ప, రాఘవేంద్ర, అల్లీసాబ్, నరసప్ప, అబ్దుల్, వెంకటేశ్, లక్ష్మన్న, చెక్క లక్ష్మన్న, రాముడు, దస్తగిరి, ఉసేన్ సాబ్, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# గ్రామసభ నిర్వహణలో ప్రోటోకాల్ పాటించని పీఎస్

**పెద్దకడబూరు, అక్టోబర్ 5 (శ్రీచక్ర) :**
పెద్దకడబూరు మండలంలోని గంగులపాడులో గురువారం జరిగిన గ్రామసభలో ప్రోటోకాల్ పాటించలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామంలోని ఉప సర్పంచుకు, వార్డు సభ్యులకు సమాచారం ఇవ్వకుండా తలుపులు వేసుకొని గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి గ్రామసభ నిర్వహించారు. సమాచారం తెలుసుకున్న గ్రామ టీడీపీ నేతలు అక్కడికి చేరుకొని ప్రోటోకాల్ పాటించకుండా గ్రామసభ నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు టీడీపీ సానుభూతి పరులైనందుకే గ్రామసభ గురించి సమాచారం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పంచాయతీ సెక్రటరీపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# ఆరోగ్య సంరక్షణే వైసీపీ ప్రభుత్వ ధ్యేయం



**శ్రీ చక్ర మర్రిపాడు**

ప్రజలందరి ఆరోగ్య సురక్షణే ప్రభుత్వ అధ్యయమని ఎంపీపీ గంగవరపు లక్ష్మి శ్రీనివాస్లు నాయుడు తెలిపారు. గురువారం నాడు మర్రిపాడు మండలంలోని కంపసముద్రం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇంటింటికి వెళ్లి ఆరోగ్య వివరాలను వాలంటీర్లు, వైద్య సిబ్బంది సేకరించడం జరిగిందన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నరు. ప్రతి ఒక్కరిని ఆరోగ్యంగా చూడడమే సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యంగా పాలన సాగిస్తున్నారన్నారు. వైద్యాధికారి గోపీనాథ్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించడంజరిగిందన్నారు. వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. ఈ శిబిరం నందు మాజీ మండల కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, ఎంపీడీవో పి. నాగమణి, మండల కన్వీనర్ బొర్రా.సుబ్బారెడ్డి, బూదవాడ సొసైటీ అధ్యక్షులు నారపరెడ్డి సుబ్బారెడ్డి, వైసిపి నాయకులు బి.రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి : కార్యాచరణ రూపొందించాలన్న కలెక్టర్



**శ్రీచక్ర నెల్లూరు**

నెల్లూరు జిల్లా వ్యాప్తంగా బాల్య వివాహాలను పూర్తి స్థాయిలో అరికట్టేందుకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. గురువారం నెల్లూరు కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో కలెక్టర్ హరి నారాయణన్, రెవెన్యూ, విద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై జిల్లాలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బాల్య వివాహాలను అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యపై సమీక్షించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రెవెన్యూ, పోలీసు, విద్యా శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంగా పనిచేస్తూ కౌమార దశలో ఉన్న బాలికల సాధికారత, బాల్య వివాహాల నిరోధానికి చేపట్టాల్సిన చర్యలపై కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా రెవెన్యూ అధికారిని ఆదేశించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పాఠశాలల్లో పెద్ద ఎత్తున ప్రచార మరియు అవగాహన కార్యక్రమాలు చేపట్టేలా కార్యక్రమాలను రూపొందించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలతో పాటు ప్రతి గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో వున్న 12 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలికల వివరాలను సిద్ధం చేయాలని ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, జిల్లా విద్యా శాఖాధికారి గంగా భవానీ, ఐసిడిఎస్ పిడి హేమ సుజన తదితరులు పాల్గొన్నారు.

# 23న తెలుగు శక్తి ఆధ్వర్యంలో బహిరంగ చర్చా వేదిక

హాజరయ్యేందుకు బండారు సత్యనారాయణ మూర్తి అంగీకారం

**విశాఖపట్నం, అక్టోబరు 5 శ్రీ చక్ర**

మంత్రి రోజా పై బండారు చేసిన వ్యాఖ్యల పై నిజా నిజాలను నిర్ధారించుకునే క్రమంలో బహిరంగ చర్చావేదిక ఏర్పాటు చేస్తున్నట్టు తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ తెలిపారు. ఈ నేపథ్యంలోనే బండారును చర్చా వేదికలో పాల్గొనేందుకు ఆహ్వానిస్తూ వెన్నెల పాలెం లోని ఆయన నివాసానికి గురువారం మధ్యాహ్నం బి.వి.రామ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన రామకృష్ణ బీచ్ తీరంలో బహిరంగ చర్చా వేదిక ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహిళల సమక్షంలో కొనసాగే ఈ బహిరంగ చర్చ వేదికకు రావలసిందిగా బండారు సత్యనారాయణ మూర్తిని ఆహ్వానించగా ఆయన అంగీకరించారని రామ్ తెలిపారు. ఈ బహిరంగ చర్చా వేదికలో పాల్గొనేందుకు మంత్రి రోజా ను కూడా ఆహ్వానిస్తున్నామని.. ఆమె కూడా వస్తారని భావిస్తున్నాని పేర్కొన్నారు. ఇటీవల మంత్రి రోజా పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బండారు సత్యనారాయణ మూర్తి

వైఖరిని ఖండిస్తూ మంత్రి రోజా కన్నీరు పెట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మాజీ మంత్రి బండారు సత్యనారాయణ ను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేయడం.. న్యాయస్థానంలో బెయిల్ మంజూరు చేయడం సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తెలుగు శక్తి ఆధ్వర్యంలో నిర్వహించబోయే బహిరంగ చర్చా వేదిక పై ఆసక్తి నెలకొంది.

# ప్రజల వద్దనే కార్పొరేట్ తరహా వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం

పేద ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంచడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం ....జడ్పిటిసి సభ్యులు రావెళ్ల నాగేంద్ర.

తండ్రికి తగ్గ తనయుడుగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించిన ఘనత ఆయనకే దక్కుతుంది...మండల కన్వీనర్ బాల గురువారెడ్డి.

ప్రజలందరూ వైద్య సేవలు అందించడమే జగనన్న లక్ష్యం ...సొసైటీ అధ్యక్షులు రామాంజనేయులు, మండల వైస్ ఎంపీపీ మధు తదితరులు

**శ్రీ చక్ర ఉదయగిరి వరికుంటపాడు**

వరికుంటపాడు మండలంలోని రామాపురం గ్రామ సచివాలయ పరిధిలో గురువారం నాడు మండల వైద్య అధికారులు కరిష్మా ఆయేషా ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో చేవూరు శ్రీదేవి నేతృత్వంలో స్థానిక మండల జడ్పిటిసి సభ్యులు రావెళ్ల నాగేంద్ర అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల జడ్పిటిసి సభ్యులు రావెళ్ల నాగేంద్ర, మండల కన్వీనర్ బాల గురువారెడ్డి, సొసైటీ అధ్యక్షులు రామాంజనేయులు, మండల ఉపాధ్యక్షులు మధు, పాల్గొన్నారు. అనంతరం మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై. యస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా నేరుగా ప్రజల వద్దకే వైద్య నిపుణులను స్వయంగా గ్రామానికి పంపించి ఉచితంగా అందించడం ద్వారా పేద బడుగు బలహీన వర్గాలకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రజలందరకు అవసరమైన వైద్య సేవలను ఉచితంగా నేరుగా ప్రజలకు అందించాలని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గతంలో ఏం ముఖ్యమంత్రి చేయనటువంటి గొప్ప కార్యక్రమం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారని తద్వారా పేద ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామీణ ప్రజలకు సంక్షేమం అందించడమే లక్ష్యంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా గ్రామంలో కోటిన్నర పైచిలుకు నిధులు కేటాయించి మౌలిక సదుపాయాల లో భాగంగా సచివాలయం, రైతు భరోసా, వైయస్సార్ హెల్త్ క్లినిక్, తదితర భవనాలు నిర్మించడమే కాకుండా గ్రామాల్లో అంతర్గత సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ముఖ్యంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు నేరుగా ప్రభుత్వ సేవలు సచివాలయం ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు విత్తనాలు తదితర అవసరమైనటువంటి అన్ని రకాలు నేరుగా ప్రజలకే అందిస్తుందని అన్నారు. అంతేకాకుండా వైయస్సార్ హెల్త్ క్లినిక్ ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు. ఈ ఒక్క కార్యక్రమం ద్వారా ప్రముఖ వైద్య నిపుణుల ద్వారా వైద్య పరీక్షలు తో పాటు అవసరమైనటువంటి మందులను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని తెలిపారు. ప్రజలందరూ ప్రభుత్వం అందిస్తున్నటువంటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇవే కాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలు నవరత్నాలు, జగనన్న తోడు, జగనన్న చేయూత, తదితర సంక్షేమ కార్యక్రమాలు స్థానిక వాలంటీర్ ఆధ్వర్యంలో నేరుగా ప్రజలకు అందించడం జరుగుతుందని అన్నారు. అందువలన ప్రజలందరూ భవిష్యత్తులో మళ్లీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మరో సారీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని తెలిపారు. అనంతరం మండల కన్వీనర్ బాల గురువారెడ్డి మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడు పేరు తెచ్చుకున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆనాడు కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల ఆరోగ్యమే మహాభాగ్యం అనే లక్ష్యంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్యశ్రీ, 108, 104, తదితర సేవలు రూపకల్పన చేసి రాష్ట్ర ప్రజలకు అందించి పేద బడుగు బలహీన వర్గాల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహా నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. అంతేకాకుండా నేడు ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అలాగే పేద బడుగు బలహీన వర్గాల ఆరోగ్యమే మహాభాగ్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రూపకల్పన చేసి నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం ప్రజలందరూ ఆరోగ్యాన్ని కాపాడుటకు ప్రముఖ వైద్య నిపుణులను నేరుగా ప్రజల వద్దకే పంపించి అవసరమైన వాటి అవసరమైనటువంటి వైద్య చికిత్సలు చేయడంతో పాటు వాటిని పరిశీలించి అవసరమైనటువంటి మందులను ప్రభుత్వం ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఇటువంటి మహోత్ర కార్యక్రమం గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని అడపాదడపా కొన్ని స్వచ్ఛంద సంస్థలు క్యాంపులు ఏర్పాటు చేసి చికిత్స అందించే వాళ్ళని కానీ నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరాయంగా రాష్ట్ర ప్రజలకు అవసరమైనటువంటి వైద్య సేవలను అందించటానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేసి తద్వారా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడమే కాకుండా కార్యక్రమం అనంతరం కూడా సంబంధిత బాధితులకు నిరంతరాయంగా స్థానిక వైద్యాధికారులు ఏఎన్ఎం స్థానిక మెడికల్ ఆఫీసర్ తదితరులు పర్యవేక్షణలో కొనసాగించడమే కాకుండా ప్రజలందరినీ ఆరోగ్యంగా తీర్చిదిద్దడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం అని అన్నారు. అందువలన ప్రజలందరూ అవసరమైనటువంటి వైద్య సేవలను వినియోగించుకొని తద్వారా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఇవే కాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలు నేరుగా ప్రజలకు అన్ని వర్గాల వారికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ



ఓసీలకు పలు సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఆ యొక్క సంక్షేమ కార్యక్రమాల నగదును నేరుగా ప్రజలకు వారి అకౌంట్లో వేయడం జరుగుతుందని తెలిపారు . అందువలన మళ్లీ నేరుగా ప్రజలకు సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రయోజనం పొందాలంటే మళ్లీ ఈ రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అలాగే ఉదయగిరి నియోజకవర్గం లో మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని ఎమ్మెల్యేగా గెలిపించుకొని భవిష్యత్తులో కూడా సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర ప్రజలు మరియు నియోజకవర్గ ప్రజలు గ్రామ ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఎంపీడీవో చేవూరి శ్రీదేవి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రభుత్వం వైద్య సేవలు నేరుగా అందించడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి మండల వైద్యాధికారి ఆయేషా, కరిష్మా పర్యవేక్షణలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు కోటేశ్వరరావు, జనరల్ వైద్య నిపుణులు వెంకట్ తరుణ్, కావ్య శ్రీ, కవిత, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు అని తెలిపారు. అంతేకాకుండా సచివాలయ పరిధిలోని ప్రజలందరూ తమ ఆరోగ్య సమస్యలను వైద్య నిపుణులు చేత పరీక్షించుకొని అవసరమైన మందులు ఉచితంగా పొందాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమంలో సచివాలయ పరిధిలో మొత్తం 250 మంది వైద్య సేవలు వినియోగించుకున్నారని తెలిపారు. ముందుగా జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేలో ప్రజలు కేవలం స్వల్పంగా టోకన్లో నమోదు చేసుకున్నారని కానీ అప్పటికప్పుడు స్థానిక సచివాలయ పరిధిలోని గ్రామ ప్రజలు మరింతగా పాల్గొని జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలు సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. అంతేకాకుండా ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వచ్చినటువంటి ప్రజలకు అధికారులకు సిబ్బందికి అందరికి అవసరమైన సౌకర్యాలతో పాటు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసినటువంటి మండల జడ్పిటిసి సభ్యులు రావెళ్ల నాగేంద్ర కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా సహాయ సహకారాలు అందించిన వివిధ శాఖల అధికారులకు సిబ్బందికి అందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నేతలు రాయవరపు మధు, చెన్నా రాయుడు సచివాలయ కన్వినర్ లు, మాజీ సర్పంచ్ చెన్నకేశవులు, మండల ఎంఈఓ 2 రమణయ్య, తదితర మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు, పంచాయతీ సెక్రటరీలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, గృహసారథులు, తదితరులు పాల్గొన్నారు.

# పవన్‌కు క్రిష్ణా పోలీసుల నోటీసులు

**విజయవాడ , అక్టోబరు 5 శ్రీ చక్ర**

వారాహి యాత్రలో భాగంగా ఇవాళ పెడన సభలో సభ జరగనుంది. ఈ సభలో ప్రభుత్వం అసాంఘిక శక్తులతో దాడులు చేయించేందుకు కుట్ర చేస్తోందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆరోపణలు చేశారు. ఈ కామెంట్స్ ఒక్కసారిగా కలకలం సృష్టిస్తున్నాయి. తీవ్ర ఆరోపణలపై పోలీసులు స్పందించారు. పవన్ చేసిన ఆరోపణలపై సాక్ష్యాలు ఉంటే సమర్పించాలని జనసేన అధినేతకు కృష్ణా జిల్లా పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఆ సమాచారానికి బేస్ ఏంటని ప్రశ్నించారు. ఆధారాలు లేకుండా వ్యాఖ్యలు, ఆరోపణలు చేయడం సరికాదని కృష్ణా జిల్లా ఎస్పీ జాషువా కౌంటర్ ఇచ్చారు. తాము ఇచ్చిన నోటీసులకు రిప్లై రాలేదని అలా రాని పక్షంలో ఆయన చేసిన ఆరోపణలు నిజం కావని అభిప్రాయపడాల్సి ఉంటుందన్నారు. పవన్ కల్యాణ రెచ్చగొట్టే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని అందుకే నోటీసులు ఇచ్చామన్నారు పోలీసులు. దాడులు జరగుతాయనే సమాచారం ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పాలని కోరినట్టు పేర్కొన్నారు. తాము పంపిన నోటీసులకు పవన్ నుంచి ఎలాంటి రిప్లై రాలేదని పోలీసులు వివరించారు. రిప్లై రాలేదంటే ఆయన నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారాని అనుకోవాలా? అని ప్రశ్నించారు. ఎటువంటి సమాచారంతో పవన్ వ్యాఖ్యలు చేశారని నిలదీశారు. సరైన ఆధారాల్లేకుండా వ్యాఖ్యలు, ఆరోపణలు చేయకూడదని పోలీసులు హితవు పలికారు. ఇంకా ఏమన్నారంటే...బాధ్యతారాహిత్యంగా ఆరోపణలు చేస్తే పర్యవసానాలు ఉంటాయి. రెచ్చగొట్టే భాష, సైగలు మానుకుని మాట్లాడాలి. మా సమాచార వ్యవస్థ మాకుంది. పవన్ కంటే నిఘా వ్యవస్థ మాకు బలంగా ఉంది. అసాంఘిక శక్తులుంటే కచ్చితంగా చర్యలు తీసుకుంటాం" అని ఎస్పీ జాషువా అన్నారు. పెడనలో జరగనున్న వారాహి యాత్రలో అలజడి సృష్టించేందుకు వైఎస్ఆర్‌సీపీ గూండాలు, రౌడీలతో ప్రయత్నిస్తోందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. రాళ్ల దాడులు చేసి రక్తపాతం సృష్టించాలని అనుకుంటున్నారని మచిలీపట్నంలో ఆరోపించారు. ఈ అంశంపై తనకు స్పష్టమైన సమాచారం ఉందని.. వైసీపీ వాళ్లు ఎంత రెచ్చగొట్టినా రెచ్చిపోవద్దని పార్టీ శ్రేణులను కోరారు. వారాహి యాత్రపైకి రాళ్లతో ఎవరైనా దాడులకు వస్తే వారిపై దాడి చేయవద్దని పట్టుకుని పోలీసులకు అప్పగించాలన్నారు. పెడనలో రెండు, మూడు వేల మంది రౌడీముకలు రాళ్ల దాడుల కోసం వచ్చే అవకాశం ఉందన్నారు. పెడనలో జరిగే పరిణామాలకు ప్రభుత్వం, డీజీపీ బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పులివెందుల రౌడీయిజం చేయాలని చూస్తే ఊరుకోమని ఈ అంశంపైతమకు స్పష్టమైన సమాచారం ఉందన్నారు. జగన్ రెడ్డి ఇలాంటి పిచ్చి పిచ్చి వేషాలేస్తే భవిష్యత్‌లో దారుణమైన పరిస్థితులు ఉంటాయని గుర్తుంచుకోవాలని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. వారాహి యాత్రలో భాగంగా పవన్ కల్యాణ్ కృష్ణా జిల్లాలో పర్యటిస్తున్నారు. అవనిగడ్డలో బహిరంగసభ తర్వాత రెండు రోజుల పాటు మచిలీపట్నం కేంద్రం జనవాణి కార్యక్రమంతో పాటు పార్టీ నేతలతో సమావేశాలు నిర్వహించారు. ఇవాళ పెడన నియోజకవర్గంలో పర్యటించనున్నారు. అక్కడ ఎమ్మెల్యేగా, మంత్రిగా జోగి రమేష్ ఉన్నారు. జోగి రమేష్ గతంలో తన అనుచరులందర్నీ తీసుకుని నేరుగా చంద్రబాబు ఇంటిపైకే దాడికి వెళ్లారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆ తర్వాతే ఆయనకు మంత్రి పదవి లభించింది. పవన్ కల్యాణ్‌పై దురుసుగా మాట్లాడేవారిలో జోగి రమేష్ కూడా ఒకరు.

## సరైన ఓటర్ల జాబితా తయారీకి కృషి చేయండి - కమిషనర్ హరిత

**తిరుపతి, అక్టోబరు 5 శ్రీ చక్ర**

రానున్న సాధారణ ఎన్నికలలకు తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గపు ఓటర్ల జాబితా తయారీకి అవసరమైన విచారణలు సకాలంలో పూర్తి చేసి, 27 అక్టోబర్ 2023 తేదీన ప్రకటించనున్న ముసాయిదా ఓటర్లజాబితా సమయానికి క్లైములు సిద్ధంగా వుంచుకోవాలని తిరుపతి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత బిల్వోలకు ఆదేశాలు జారీ చేసినారు. తిరుపతికచ్చపి ఆడిటోరియంలో గురువారం బిల్వోలకు నిర్వహించిన సమావేశంలో కమిషనర్ హరిత మాట్లాడుతూ డూప్లికేట్ ఓటర్లకు సంబంధించిన ఫారం ఏ విచారణలు చేయవలయునని సూచించారు. ఓటర్లనుతొలగించు విషయంలో జాగ్రత్త వహించి, విచారణలు పూర్తి స్థాయిలో చేయవలయునని, మరణ ధ్రువీకరణ పత్రములు ఉన్న క్లైములను మాత్రమే జాబితానుండి తొలగించుటకు సిపార్సు చేయవలయు నని,ఒకే ఇంటినందు 10 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉంటె వివరాలు సేకరించవలయునని, ఫారం బి నోటీసులు జారీ చేసిన వారి విషయంలో, మరొక్కసారి ఇంటింటికి వెళ్లి విచారణ చేయవలయునని, ఎటువంటిధ్రువపత్రములు లేకుండా ఓటర్లను తొలగించరాదని ఆదేశించారు.

# గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

రాయికుదురు గ్రామంలో పలు శంకుస్థాపనలు ప్రారంభోత్సవా లు చేసిన ఎమ్మెల్యే గ్రంధి

**వీరవాసరంఅక్టోబర్ 6 శ్రీ చక్ర**

వీరవాసరం మండలం రాయకుదురు గ్రామంలో గురువారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చేతులమీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనను ప్రారంభోత్సవం జరిగాయి. రు .6 లక్షల 80 వేల రూపాయలతో చింతలకోటిగరువు నుండి రాయకుదురు గ్రామం వరకు నూతనంగా ఏర్పాటు చేసినటువంటి స్ట్రీట్ లైటింగ్ నుప్రారంభించారు 10 లక్షల రూపాయలతోలి నూతనంగా నిర్మించిన ఎస్సీ, బీసీ కాలనీలో సిమెంటు రోడ్ శంకుస్థాపన చేశారు లక్షల రూపాయలతో మానసదేవి గుడి వద్ద నూతనంగా నిర్మించిన సిమెంటు రోడ్డును ప్రారంభించారు. 4 లక్షల 75 వేల రూపాయలతో నూతనంగా నిర్మాణం చేసిన జగన్నాథరావుపేటలో సిమెంటు రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గెడ్డం భారతీ భాస్కరరావు, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు,ఆర్డీవో దాసి రాజు తాసిల్దార్ ఎం. సుందర్రాజు,ఎంపీడీవో కే. జ్యోతి, రాయికుదురు సొసైటీ అధ్యక్షులు కట్రెడ్డి రాంబాబు, అండలూరు బ్యాంక్ అధ్యక్షులు మానుకొండ ప్రదీప్ కుమార్, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షులు గొలగాని సత్యనారాయణ, ఏం సి డైరెక్టర్ చిలకపాటి సునీత వీరవాసరం గ్రామ సర్పంచ్ చికిలే మంగతాయారు, తోకలపూడి గ్రామ సర్పంచ్ వీరవల్లి శ్రీనివాసరావు, వడ్డీగూడెం గ్రామ సర్పంచ్ సైదు శ్రీనివాసరావు, జడ్పిటిసి మాజీ సభ్యులు పోలిశెట్టి దాసు,, మండల వైసీపీ కన్వీనర్ కడలి ధర్మారావు, గూడూరి ఓంకారం,



భీమవరం పట్టణ వైసీపీ అధ్యక్షులు తోట భోగయ్య, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి పి. దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కళామతల్లి ముద్దు బిడ్డ, ఎం.జి.రామారావు 5వ వర్ధంతి

**భీమవరం అక్టోబర్ 5 : శ్రీ చక్ర**

సినీ నాటక రచయిత, వీధి నాటకాల ప్రయోక్త, కళామతల్లి ముద్దు బిడ్డ, ఎర్ర సినిమాలకు చిరునామా అయిన ఎం.జి.రామారావు కల కాలం ప్రజల గుండెల్లో నిలిచే ఉంటారని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాంప్రసాద్ అన్నారు. ఎం.జి.రామారావు 5వ వర్ధంతిని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో గురువారం ప్రజానాట్యమండలి కళాకారులు ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీతారాంప్రసాద్ మాట్లాడుతూ తన కలాన్ని కత్తిగా చేసుకుని ఆయన రూపొందించిన కళా రూపాలు, రచనలు ప్రజల్లో చైతన్యం నింపాయని కొనియాడారు. యువతరం కదిలింది, ఎర్ర మల్లెలు, విప్లవ శంఖం, ఎర్ర మట్టి తదితర సినిమాలకు కథ, సంభాషణలు అందించి ఎం.జి.రామారావు సరి కొత్త ట్రెండ్ సృష్టించారని, చిరంజీవి నటించిన సందేశాత్మక చిత్రం జాతర కు ఆయన సమకూర్చిన సంభాషణలు జనాలను జాగృతం చేశాయని సీతారాంప్రసాద్ గుర్తుచేశారు. సత్యం వధ, ఇరుసు, జ్వాల సింహం, యుగ సంధి, నిన్న నేడు రేపు వంటి నాటకాలు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజల్లో సామాజిక స్పృహను తట్టి లేపాయని, ఎన్నో సామాజిక సమస్యలకు పరిష్కారం చూపాయని ఆయన కొనియాడారు. 1974లో ఆంధ్రప్రదేశ్ లో ప్రజానాట్యమండలి పునర్ నిర్మాణంలో కీలకంగా వ్యవహరించి ఊరూరా ప్రజానాట్యమండలిని తీసుకెళ్లిన ఘనత ఆయనకే దక్కుతుందని తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు కమ్యూనిస్టుగా, కళాకారునిగా బ్రతికారని ఆయన స్ఫూర్తితో కళాకారులు ముందుకెళ్లాలని ఆయన కోరారు. కళా రంజని వ్యవస్థాపకులు జవ్వాది దాశరధి శ్రీనివాసరావు, కళాకారులు పులఖండం ఉగాది, ఛాన్




భాషా తదితరులు మాట్లాడారు. తొలుత ప్రజానాట్య మండలి కళాకారులు తిరుమాని చంటి రాజు, తిరుమాని కామేశ్వరరావు విప్లవ గేయాలతో ఎం.జి.రామారావుకు నివాళులర్పించారు. నాగిడి శాంతమూర్తి, నాగిడి సుందరరావు, కాటి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసకు అభినందనలు తెలిపిన రాయకుదురు గ్రామ సర్పంచ్ దంపతులు

**భీమవరం అక్టోబర్ 5 శ్రీచక్ర**

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రభుత్వ విప్ గా భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసు ను ప్రభుత్వం నియామకం చేయడంతో గురువారంరాయకుదురు గ్రామంలో పలువురు అభినందించారు. భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అభివృద్ధి, సంక్షేమం పెద్ద ఎత్తున చేపడుతున్న భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కు ప్రజలంతా అండదండగా నిలుస్తారని ప్రత్యేక అభినందనలు తెలిపారు .శాలువలు తో ఘనంగా సత్కరించారు. అభినందించిన వారిలో ఆర్డీవో దాసిరాజు, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గ నాగమల్లేశ్వరరావు, జెసిఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, రాయకుదురు సర్పంచ్ గెడ్డం భారతి, గెడ్డం భాస్కరరావు, గోల గాని సత్యనారాయణ, చవాకుల సత్యనారాయణ మూర్తి, గూడూరు ఓంకారం, కడలి ధర్మారావు , గుబ్బల సత్యనారాయణ మూర్తి, ఎం సుందర్రాజు, కే జ్యోతి, షేక్ సత్తార్ సాహెబ్, తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు



# సుపారి గ్యాంగ్ అరెస్ట్

**ఏలూరు, అక్టోబర్ 5 (శ్రీచక్ర)**

ఏలూరులో ఒక వ్యక్తిని చంపుతామని బెదిరించిన సుపారీ గ్యాంగ్‌కు చెందిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఏలూరు టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో సిఐ పి చంద్రశేఖర్ మీడియా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. గుంటూరు జిల్లాకు చెందిన అన్నే కాంతారావు అనే వ్యక్తిని కిడ్నాప్ చేసి ఒక హొటల్‌లో నిర్బంధించి దాట్ల బాల వెంకట సత్యనారాయణ రాజు, చామల వినయ్ కుమార్ అనే ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా కొట్టారు. ఈ మేరకు అక్టోబర్ 2వ తేదీన కాంతారావు టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారని వివరించారు. నిందితుల్లో ఒకరైన దాట్ల బాల వెంకట సత్యనారాయణ రాజుకు బాధితుడు కాంతారావుకు గతంలో పరిచయం అయిందని సీఐ చెప్పారు. ఈ పరిచయం మీద సత్యనారాయణరాజు తన అకౌంట్ ఫ్రీజ్ అయిందని, తనకు 50 లక్షలు ఇస్తే రెండు కోట్లు తన అకౌంట్ అన్‌ఫ్రీజ్ అయ్యాక చెల్లిస్తానని చెప్పాడని ఫిర్యాదులో బాధితుడు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 2017-2019 మధ్యలో 50 లక్షలు ఇచ్చానని తెలిపారు. ఆ తర్వాత ఎన్ని రోజులైనా డబ్బు ఇవ్వకపోవడంతో రాజు ఇంటికి వెళ్తే దొరకలేదని చెప్పారు. తర్వాత అతను బెంగళూరు కోర్టుకు వాయిదాకు హాజరవుతున్న విషయం తెలిసి అక్కడికి వెళ్ళి నిలదీస్తే అక్కడే ఉన్న చామల వినయ్ కుమార్ విషయం సెటిల్ చేస్తానని చెప్పారన్నారు. తర్వాత బాధితుడు కాంతారావును కిడ్నాప్ చేసి ఏలూరులో ఒక హొటల్‌లో నిర్బంధించి తీవ్రంగా కొట్టారన్నారు. ఆ తర్వాత జంగారెడ్డిగూడెం రోడ్లో తుపాకులతో బెదిరించి చంపుతామన్నారని కాంతారావు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు డి.ఎస్.పి శ్రీనివాసరావు నేతృత్వంలో టూ టౌన్ సీఐ చంద్రశేఖర్ తన సిబ్బందిని నాలుగు టీములుగా విభజించి హైదరాబాద్ వైజాగ్ లలో ముద్దాయిల కోసం గాలించారు. నాలుగో తేదీ వంగూరు హైవే బ్రిడ్జ్ పై కార్లో ప్రయాణిస్తున్న ముద్దాయి దాట్ల బాల వెంకట సత్యనారాయణ రాజు , చామల వినయ్ కుమార్ లను హైదరాబాద్లో అరెస్ట్ చేశారు. వీరితో పాటు నిందితులుగా వున్న మరో నలుగురి కోసం రెండు టీమ్‌లు గాలిస్తున్నాయని సీఐ వివరించారు. ఈ సందర్భంగా బాధితుడు కాంతారావు మీడియాతో మాట్లాడుతూ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో త్వరతగిన స్పందించి ముద్దాయిలను అరెస్ట్ చేసినందుకు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.



# ఉత్తమ రైతు హరినాథ్ రాజుకు సత్కారం



**భీమవరం అక్టోబర్ 6శ్రీ చక్ర**

వ్యసాయం లో అధిక దిగుబడులు సాధిస్తూ, కొత్త వరి వంగడాలు సాగు చేస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న భూపతిరాజు హరినాధ్ రాజు అభినందనీయుడని మార్టేరు వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త ఎం భరత లక్ష్మి అన్నారు. గురువారం మార్టేరు లో రబీ విత్తనదినోత్సవం సందర్భంగా హరినాధ్ రాజును ఘనంగా సత్కరించారు. వ్యవసాయ రంగం లో కృషి చేస్తున్న హరినాధ్ సేవలు గుర్తించి ఈ సత్కారం చేసినట్లు తెలిపారు. శాస్త్రవేత్త శ్రీనివాస్, మాట్లాడారు. ఈ సందర్భంగా ఉండి లయిన్స్ క్లబ్ అధ్యక్ష, కారదర్శులు వేగేశ్న అనంత లక్ష్మి, కన్నెగంటి రూత్ కళ, క్లబ్ అడ్మి స్ట్రేటర్ రుద్రరాజు నరసరాజు, క్లబ్ ఉపాధక్షులు సత్తి బ్రహ్మ రెడ్డి, గాదిరాజు రంగరాజు, లయిన్స్ సభ్యులు గాదిరాజు వెంకటేశ్వ ర రాజు,ముదునూరి శివరామరాజు, కాగిత మహం కాళి, కలిదిండి సీతారామ రాజు, బుద్ధరాజు సుబ్బరాజు, బొండాడకేశవ రావు,గొట్టుముక్కల రాము నంబూరి కాశీ విశ్వేశ్వరరావు,పాలతీర్థ నరసింహ రావు, బొండాద సూర్య బ్రహ్మానందం తదితరులు అభినందించారు.

# ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు మార్గదర్శకులు

8 మంది ఉపాధ్యాయులకు సత్కారం



**భీమవరం అక్టోబర్ 5శ్రీ చక్ర**

ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు మార్గదర్శకులుగా ఉండాలని, వారి పిల్లలు ఏ రంగంలో రాణిస్తారో ముందుగా తెలియజేయాలని డిఎన్నార్ కళాశాల పిజిక్స్ హెచ్ వొడి, ఎన్ సిసి మేజర్ ఏ వీరయ్య అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో పిఎస్ఎం బలికొన్నత పాఠశాలలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని 8 మంది ఉపాధ్యాయులను సత్కరించారు. వీరయ్య మాట్లాడుతూ గురువులు విద్యా బోధనతో తమ విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపుతారనే నమ్మకంతో తల్లిదండ్రులు వారి పిల్లలను బడికి పంపుతారని, గురువులు చేసిన త్యాగానికి, సేవలను సమాజం ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటుందని తెలిపారు. తెలుగు ఉపాధ్యాయులు, ప్రముఖ రచయిత కలిగొట్ల గోపాలశర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ విద్యా బోధనతో సమాజంలో మార్పు తెచ్చి సమ సమాజ స్థాపనకు కంకణ బద్ధులు కావాలని తెలిపారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని 8 మంది ఉపాధ్యాయులు పిఎస్ఎం బలికొన్నత పాఠశాల హెచ్ ఎం సుధారాణి, పి చిట్టి కుమరిజ్ రచయిత కలిగోట్ల గోపాల శర్మ, అర్అర్ డిఎస్ కళాశాల పి అమూల్య రావు, ఎం సూర్యనారాయణ, బర్డోలి స్కూల్ పి సుజాత, కే దుర్గ లను సత్కరించామని తెలిపారు. కార్యక్రమంలో అరసవల్లి సుబ్రమణ్యం, ఉండపల్లి రమేష్ నాయుడు, భట్టిప్రోలు శ్రీనివాసరావు, వారణాసి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు పండ్లు పంపిణీ

**భీమవరం అక్టోబర్ 5 శ్రీ చక్ర**

భీమవరం పట్టణంలోని ,ప్రభుత్వ ఆసుపత్రిలోని ఏఆర్టి .సెంటర్ నందు పాజిటివ్ పీపుల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో పేషెంట్లకు పౌష్టికాహారం ,పండ్లు పంపిణీ చేయడం జరిగిందని సొసైటీ కార్యదర్శి కముజు శ్రీనివాసరావు తెలిపారు. ఏఆర్టీ సెంటర్ వైద్యులు డాక్టర్ ఎం . గోవింద్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించామని, హెచ్.ఐ.వి. పేషెంట్లకు డాక్టర్ ఎం . గోవిందబాబు ప్రభుత్వ పరంగాను ,వ్యక్తిగతంగాను వైద్యంతోపాటు దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో పౌష్టికాహారం అందించడంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కోశాధికారి శేషా రాజ్యం, సభ్యులు భారతి తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరాపల్లి శ్రీవిద్యా గణపతి నాయుడు కి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి



**తిరుచానూరు, అక్టోబర్ 5 (శ్రీచక్ర)**

శతసహస్రమానంభవతిః నేడు జన్మదినమైన మన సహజనితులు,తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరాపల్లి శ్రీవిద్యా గణపతి నాయుడు కి ఆ పరమేశ్వరుడు ఆయురారోగ్యైశ్వర్యభోగ భాగ్య సంపద్ వైభవ సమృద్ధిని కలుగజేయాలని త్రికరణ శుద్ధిగా కోరుకుంటు... హృదయ పూర్వక జన్మదిన శు భాకాంక్షలు... సర్పంచ్ రామచంద్రారెడ్డి, ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండలం తూర్పు వైఎస్ఆర్సిపి విభాగ అధ్యక్షులు %ఢ% తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి, వార్డు నెంబర్ మునీంద్ర రాయల్, ముండ్లపూడి సర్పంచ్ సన్యాసి సురేష్ రెడ్డి (సూరి), బ్రాహ్మణ పట్టు ఎంపీటీసీ యోగానంద రెడ్డి, తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తిరుమలయ్య, అబ్దుల్ షేక్ వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితవాడల్లో పులివర్తి వినీల్ పర్యటనకు విశేష స్పందన

"బాబుతో నేను" కరపత్రాల పంపిణీ



**చంద్రగిరి, అక్టోబర్ 5 (శ్రీచక్ర)**

తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరశిస్తూ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని కుమారుడు, టిడిపి యువజన నాయకుడు పులివర్తి వినీల్ చేపట్టిన "బాబుతో నేను" కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తున్నది. మండల పరిధిలోని శేషాపురం, కందులవారి పల్లి, దళితవాడల్లో గురువారం ఆయన బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికీ వెళ్ళి "బాబుతో నేను" కరపత్రాలను పంపిణీ చేశారు. చంద్రబాబు అరెస్ట్ పట్ల దళితుల్లో చైతన్యం వచ్చే విధంగా తన ప్రణాళికను సిద్ధం చేసుకున్న వినీల్ నిత్యం ప్రజల్లో వుంటున్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసు పూర్తిగా కక్ష సాధింపు చర్యగా పేర్కొంటూ... 2024 ఎన్నికలలో పులివర్తి నానికి ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని, అందరూ కలిసికట్టుగా పని చేయాలని ప్రజలకు పిలువు నిస్తూ ముందుకుసాగారు.

## రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు : డాక్టర్ పి.సి.రాయులు

**తిరుపతి, అక్టోబర్ 5 (శ్రీచక్ర)**

రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకునే విధంగా సభ్యులు చర్చించారు. జోనల్ రైల్వేస్ యూజర్స్ కన్సూటేటివ్ కమిటి సమావేశం సికింద్రాబాద్ రైల్వే హౌస్లో గురువారం జరిగింది. మెంబర్స్, ఎం.పి.లు, అధికారులు, జనరల్ మేనేజర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దాదాపు 25 మంది సభ్యులు. ఎం.పి.లు ప్రసంగించారు. రైల్వే ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించడం కోసం ఈ కమిటి సుధీర్ఘ చర్చ జరిపింది. అందులో డాక్టర్ పి.సి.రాయులు జడ్.ఆర్.యు.సి.సి. మెంబర్, తిరుపతి యొక్క రైల్వే అభివృద్ధి గురించి తెలియజేశారు. తిరుచానూరు రైల్వేస్టేషన్ను త్వరగా ప్రయాణీకులకు వాడుకలోకి తీసుకురావడానికి కోసం రెండు రైల్వే లైన్లను అధనంగా పెంచుతూ త్వరగా ప్యాసింజర్ల కోసం ఓవర్ బ్రిడ్జి కట్టాలని అడిగారు. అలాగే తిరుచానూరు బదులుగా తిరుపతి ఈస్ట్గా పేరు మార్చాలని అడిగారు. తిరుపతి వెస్ట్ స్టేషన్ని డెవలప్ చేయవలసినదిగా కోరారు. తిరుపతి ప్రజలకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. చంద్రగిరి రైల్వే స్టేషన్ను ప్రయాణీకులకు శ్రీనివాస మంగాపురం పేరుతో వాడుకలోకి తీసుకురావాలని, తిరుపతి నుండి తిరువణ్ణామలై ఒక మోనో రైల్ నడపవలసినదిగా కోరారు. భక్తుల సౌకర్యార్థం తిరుపతి నుంచి వందేభారత్ రైలును బెంగుళూరు %ఢ% మైసూరుకు అతి త్వరలో రైలును నడపవలసినదిగా విన్నవించారు.



# పచ్చారువాండ్ల పల్లిలో వెలగని విద్యుత్ దీపాలు, చీకట్లో గ్రామస్తులు

మొబైల్ ఫోన్ వెలుగులతో నిరసన వ్యక్తం చేస్తున్న పులివర్తి సుధా రెడ్డి, గ్రామస్థులు...

మా గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు ఆవేదన వ్యక్తం చేసిన గ్రామస్తులు...

**యర్రావారి పాలెం అక్టోబర్ 5 (శ్రీచక్ర)**

యర్రావారి పాలెం మండలం, కమలయ్యగారి పల్లె పంచాయతీలో "బాబుతో నేను" అనే కార్యక్రమంలో ఇంటి ఇంటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ గురించి వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ... భరోసా కనిపిస్తూ ముందుకు సాగుతున్నారు. గ్రామాల పర్యటనలో భాగంగా ఈరోజు కమ్మల్ల పంచాయతీలో కమలయ్య గారి పల్లి, తూర్పుపల్లి, తాటిమాకులపల్లి, యనమల పల్లి, మంది రెడ్డి గారి పల్లి, తెట్టపల్లి, వెద్దేవాండ్ల పల్లి, పచ్చారవాండ్ల పల్లి, కార్ల వాండ్ల పల్లి పలు పంచాయతీలలో తిరుగుతూ సాయంత్రం 7 గంటలకు కమలయ్య గారి పంచాయితీ,పచ్చారువాండ్లపల్లి పర్యటనలో గ్రామస్తులు పలు సమస్యలను సుధా రెడ్డికి వివరించారు. సమస్యలలో ముఖ్యంగా తాగడానికి నీళ్ళు లేక ఇబ్బంది పడుతున్నట్లు... వీధిలైట్లు వెలిగి సుమారు 6 నెలల పైన అవుతుందని పిల్లలు, వృద్ధులు బయట తిరగడానికి కూడా భయపడుతున్నట్లు తెలిపారు. స్పందించిన సుధా రెడ్డి చంద్రగిరి నియోజకవర్గం కోట్ల రూపాయలతో అభివృద్ధి చెందింది అంటారు. గ్రామాలలో పర్యటిస్తే తెలుస్తుంది. గ్రామాలలో గ్రామస్తులు మాత్రం ఎటువంటి అభివృద్ధి జరగలేదని, గతంలో ఓటు వేసి



మోసపోయామని, 2024 ఎన్నికలలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నానికి ఓటు వేసి గెలిపిస్తానని భరోసా ఇచ్చారు. సమస్యలపై చలించిన సుధా రెడ్డి మొబైల్ ఫోన్ వెలుగులతో నిరసన వ్యక్తం చేశారు. ఇదేనా పల్లెల అభివృద్ధి అంటూ ప్రశ్నించారు.

## న్యూ ఢిల్లీలో ఇటీవల జరిగిన ఆల్ ఇండియా థాల్ సైనిక్ క్యాంప్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు, వెండి, రజిత పథకాలను సాధించిన ఎన్ సి సి క్యాడెట్ల కు తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష చేతుల మీదుగా మెడల్స్ ను అందజేసి ఘనంగా సత్కరించారు.

















**తిరుపతి, అక్టోబర్ 5 (శ్రీచక్ర)**

ఆల్ ఇండియా థాల్ సైనిక్ క్యాంప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ డైరెక్టరేట్కు ప్రాతినిధ్యం వహించిన 91 మంది క్యాడెట్లలో తిరుపతి గ్రూప్కుచెందిన 17 మంది క్యాడెట్లు పాల్గొనగా అందులో13 మంది క్యాడెట్లు 2 స్వర్ణ పథకాలు, 4 రజత పథకాలు మరియు 7 కాంస్యా పతకాలు. కైవసం చేసుకున్నారు వారిని సన్మానించే కార్యక్రమం గురువారం తిరుపతి ఎన్ సి సి నగర్ ఎన్ సి సి క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష హాజరై విజేతలకు మెడల్స్ సర్టిఫికెట్లు అందజేసి వారితో పాటు వాళ్ళ తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ సి సి అనేది కేవలం యూనిఫామ్ వేసుకోవడం కాదు. ఎన్ సి సి క్రమశిక్షణ నైతిక విలువలు, దేశానికి మనం ఏం చేయాలి ఏం చేయకూడదు అన్న వాటిని శిక్షణ ద్వారా నేర్పించడం జరుగుతుందన్నారు భవిష్యత్తులో వారు ఏ రంగంలో ఉన్న క్రమశిక్షణ నైతిక విలువలు, దేశభక్తి కలిగి ఉన్నత శిఖరాలను చేరుకోగలుగుతారని పేర్కొన్నారు.

# ప్రజలందరికీ జగనన్న సురక్షతో వైద్య సదుపాయం

చీఫ్ సెక్రటరీ డాక్టర్ శ్యామల రావు

**చంద్రగిరి అక్టోబర్ 5 (శ్రీచక్ర)**

జగన్నన్న ఆరోగ్య సురక్షతో ప్రజలందరికీ ఉన్నత వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్యామలరావు అన్నారు. యం కొంగరవారిపల్లి సచివాలయం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎంపీడీఓ రమేష్ బాబు, తహసీల్దార్ శిరీషా, కోటాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి ప్రియాంక ఆధ్వర్యంలో నిర్వహించిన సురక్ష వైద్య శిబిరాన్ని ప్రధాన కార్యదర్శి తో పాటు జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి తదితరులు సందర్శించారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, దయాబేటిక్, హెచ్, కంటివైద్య పరీక్షలు, గర్భాశయ వ్యాధులకు, సాధన వ్యాధులకు పలు రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమానికి అమోఘమైన స్పందన వస్తుండటం సంతోషకరమన్నారు. ప్రజలు తమ గ్రామాలలో నిర్వహించే వైద్య శిబిరాలలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ తరహా వైద్యం ఇంటి ముంగిట్లో అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యులు చెప్పిన విధంగా జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీహరి,డిపియంయు శ్రీనివాసరావు, జాన్ కో ఆర్డినేటర్ తేజస్విని, డిపిహెచ్వస్ శ్రీనివాసులు రెడ్డి,డియల్డిఓ, వైద్యులు డాక్టర్ శివాజీ ప్రయాగ్, ఎంపీ హెచ్ ఈ ఓ ఈశ్వరయ్య, సిహెచ్ఓ ప్రతిభ, రమణమ్మ,లలిత, శ్యామల ,ఏయన్ యంలు ఆశాకార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొనినారు.



# ప్రాణాంతక వ్యాధులను దూరం చేసే రాగులు

మనలో చాలామంది రాగులను తీసుకోవడానికి ఎక్కువగా ఇష్టపడరు. రాగులను తీసుకోవడం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయనే సంగతి తెలిసిందే. రాగులు తీసుకోవడం ద్వారా ప్రాణాంతక వ్యాధులు సైతం దూరమయ్యే అవకాశాలు అయితే ఉంటాయి. రాగులు తీసుకోవడం ద్వారా ఆకలి తగ్గి బరువు అదుపులో ఉంటుంది. జీర్ణక్రియను నిదానం చేయడంలో రాగులు ఎంతగానో సహాయపడతాయి. ఎముకలు బలంగా ఉండేలా చేయడంలో రాగులు తోడ్పడతాయి. రాగుల్లో ఉండే కాల్షియం పిల్లల ఎదుగుదలకు ఎంతగానో సహాయపడుతుంది. మహిళలు రాగిమాల్ట్ ను తీసుకోవడం ద్వారా ఆరోగ్యానికి మేలు జరిగే అవకాశాలు అయితే ఉంటాయి. డయాబెటిస్ తో బాధ పడేవాళ్లు రాగులు తీసుకోవడం ద్వారా ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. షుగర్ లెవెల్స్ ను అదుపులో ఉంచడంలో రాగులు ఉపయోగపడతాయి.కాలేయంలోని అదనపు కొవ్వు తొలగించేలా చేయడంలో రాగులు ఎంతగానో సహాయపడతాయి. రాగులు తీసుకోవడం ద్వారా అనీమియా సమస్యకు చెక్ పెట్టవచ్చు. రాగులు తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన ప్రోటీన్/అమైనో ఆమ్లాలు లభించే అవకాశాలు అయితే ఉంటాయని చెప్పవచ్చు. వయస్సును తగ్గించడంలో రాగులు ఎంతగానో సహాయపడతాయని



చెప్పవచ్చు. రాగులు తీసుకోవడం ద్వారా బ్లడ్ ప్రెజర్ తగ్గే అవకాశం అయితే ఉంటుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేసే విషయంలో రాగులు ఎంతగానో ఉపయోగపడతాయి. రాగులతో తయారు చేసిన ఆహార పదార్థాలను తీసుకుంటే వృద్ధాప్య సంబంధిత సమస్యలు సులభంగా తగ్గే అవకాశాలు అయితే ఉంటాయని చెప్పవచ్చు. రాగులను తీసుకునే వాళ్లు ఈ విషయాలను తప్పనిసరిగా గుర్తుంచుకోవాలి.

## బచ్చలి కూర తినడం వల్ల ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు..!

మనలో చాలామంది బచ్చలికూరతో చేసిన వంటకాలను తినడానికి ఎంతగానో ఆసక్తి చూపిస్తారనే సంగతి తెలిసిందే. బచ్చలికూరతో చేసిన వంటకాల వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు, ఆరోగ్య ప్రయోజనాలు చేకూరే అవకాశం అయితే ఉంటుంది.రక్తహీనత సమస్యకు చెక్ పెట్టడంలో బచ్చలికూర సహాయపడుతుంది. మెదడు, నరాలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలకు బచ్చలి కూరతో సులువుగా చెక్ పెట్టవచ్చు.బచ్చలి కూర తీసుకోవడం వల్ల చర్మానికి కొత్త మెరుపు వస్తుందని చెప్పవచ్చు. రోజువారీ ఆహారంలో బచ్చలికూరను భాగం చేసుకోవడం ద్వారా సులభంగా బరువు తగ్గే అవకాశాలు అయితే ఉంటాయని చెప్పవచ్చు. మూత్ర విసర్జన సమస్యలకు చెక్ పెట్టడంలో బచ్చలికూర ఉపయోగపడుతుంది. శరీరంపై పుండ్లు ఉంటే బచ్చలి ఆకుల రసాన్ని కాలిన పుండ్లపై పెట్టడం ద్వారా సమస్యను దూరం చేసుకోవచ్చు. కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా చేయడంలో బచ్చలి కూర ఎంతగానో సహాయపడుతుంది. పచ్చకామెర్లు వచ్చి తగ్గిన తర్వాత బచ్చలి కూర తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. బచ్చలి ఆకులను తీసుకోవడం ద్వారా మలబద్ధకం సమస్యకు సైతం సులభంగా చెక్ పెట్టే అవకాశం అయితే ఉంటుందని చెప్పవచ్చు. కీళ్లనొప్పుల సమస్యలు, పైల్స్ సమస్యలకు చెక్ పెట్టడంలో బచ్చలి కూర ఉపయోగపడుతుంది. బచ్చలికూరను తీసుకోవడం ద్వారా నాలుక మీద ఏర్పడే పొక్కులకు చెక్ పెట్టవచ్చు. శరీరంలోని వేడిని తగ్గించడంలో బచ్చలికూర సహాయపడుతుంది. దగ్గు, పైత్యం, అతిదాహం సమస్యలు వేధిస్తుంటే బచ్చలి కూర తీసుకోవడం ద్వారా ఆ సమస్యలు దూరం అయ్యే అవకాశాలు అయితే ఉంటాయి.



## జామ ఆకులు ఆ సమస్యను తగ్గిస్తుందా?

జామకాయలు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో మనం చూస్తూనే ఉంటాం.. జామ కాయలు మాత్రమే కాదు.. జామ ఆకులు కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, ఎన్నో అనారోగ్య సమస్యలను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు.. జామకాయల్లో



కేలరీలు తక్కువగా, ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఈపండ్లు మన శరీరానికి ఎన్నో ప్రయోజనాలను కలిగిస్తాయి. అలాగే దీని ఆకులు కూడా మనకు మంచి మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు..ఈ ఆకులను హెర్బల్ టీగా కూడా ఉపయోగిస్తారు. ఇది మన శరీరాన్ని ఎన్నో శారీరక సమస్యల నుంచి కాపాడుతుంది. రోజూ జామపండును తినడం వల్ల శరీరంలో విటమిన్లు, ఖనిజాల లోపం పోతుంది. ఈ పండు మీరు బరువు తగ్గడానికి కూడా ఎంతో సహాయపడుతుంది. అయితే సంతానోత్పత్తిని పెంచడానికి ఈ ఆకులు ఉపయోగపడతాయని చెబుతున్నారు.. సంతానోత్పత్తిని పెంచడానికి జామకాయ ఉత్తమ మార్గమని నిపుణులు అంటున్నారు. దీనిని తీసుకోవడం వల్ల మహిళల్లో అండోత్సర్గము, సంతానోత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ఇందుకోసం జామ పండ్లను తినొచ్చు. లేదా జామ ఆకులను మరిగించి హెర్బల్ టీగా తాగొచ్చు.. ఇలా చెయ్యడం వల్ల ఇలా చెయ్యడం వల్ల ఆడ, మగ ఇద్దరిలో సంతానలేమి సమస్యలు తగ్గుతాయి.. తాజా జామ ఆకులను పేస్ట్ లా చేసి పొట్ట కింది భాగంలో అప్లై చేయడం వల్ల పీరియడ్స్ తిమ్మిరి నుంచి ఉపశమనం కలుగుతుంది. అలాగేజామ ఆకులను పొడి చేసి రోజూ అర టీస్పూన్ తీసుకోవడం వల్ల శరీరంలోని వేడి తగ్గుతుంది.. ఇంకా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు.

# మునగాకు ఆరోగ్య ప్రయోజనాలు..

మునక్కాయలు అంటే దక్షిణాది తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. సాధారణంగా మునగ అనగానే మనకు గుర్తుకు వచ్చేది మునక్కాయలు. వీటిని అందరూ ఇష్టంగా లాంగించేస్తారు.మునక్కాయలు కాకుండా ఆకుల్లోనూ అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పలు పరిశోధనల్లో వెల్లడయ్యింది. మనగాకులో ఎ, సి విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. మునగాకులో అనేక విటమిన్లు, మినరల్స్ ఉన్నాయి. అలాగే కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్ కూడా మునగాకులో పుష్కలంగా ఉంటాయి. అసలు 4, 5 వేల ఏళ్ల నుంచే మన పూర్వీకులు మునగాకును మెడిసన్ తయారీలో వినియోగిస్తున్నారంటే ఆ ఆకు గొప్పతనం ఇట్టే అర్థమవుతుంది. ఆయుర్వేదంలో 300లకు పైగా వ్యాధులను నయం చేయడానికి ఈ మునగాకును ఉపయోగిస్తారు. ఆరోగ్యంతోపాటు అధిక బరువును తగ్గించి, పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వును కరిగించడంలో పోషకాలు లభించే ఆహార పదార్థాల్లో మునగాకులు ముందు స్థానంలో ఉంటాయి. మునగ ఆకు బెల్లీ ఫ్యాట్ ను తగ్గించడమే కాదు, రక్తంలోని అధిక చక్కెరలను నియంత్రించి శరీర భాగాల్లో పేరుకుపోయిన కొవ్వును బయటకు పంపుతుంది. పెద్ద పేగులను కూడా శుభ్రం చేసి శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచి జీవక్రియలను ఉత్తేజితం చేస్తుంది. మునగ ఆకులో వుండే పోషకాలు, యాంటీ ఆక్సీడెంట్లు శరీరంలోని వాపును తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. రక్తంలో చక్కర, కొవ్వులను నియంత్రించి గుండె పనితీరు మెరుగుపరుస్తుంది. కాలేయం, మెదడు ఆరోగ్యానికి మునగాకులో విటమిన్ –సి ఏడు రేట్లు కంటే 15 రేట్లు ఎక్కువగా ఈ ఆకులో ఉంటాయి. ప్రోటీన్లు, విటమిన్ – ఎ, కాల్షియం కూడా మునగాకుల్లో విరివిగా లభిస్తాయి.రక్తపోటును నియంత్రించి, ఆస్టియోపోరోసిస్, ఆర్థరైటీస్ లాంటి వ్యాధులకు ఔషధంగా పనిచేస్తుంది. అంతే కాదు చర్మంలోని మృత కణాలను తొలగించి మృదువుగా చేస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. హార్మోన్ల సమతౌల్యతను కాపాడి, కండరాల వాపు తగ్గించి, మంచి కొవ్వును అందిస్తుంది. అలెర్జీ, ఆస్తమా, శ్వాసకోశ వ్యాధుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. కాన్సర్ కణాలతో పోరాడీ ముఖ్యంగా గర్భాశయ ముఖద్వార, అండాశయ కాన్సర్లను నిరోధిస్తుంది. మెదడును కూడా చురుకుగా ఉంచుతుంది. శరీరంలో నీటి సాంద్రతను సమతాస్థితిలో ఉంచుతుంది. ఇందులో వుండే కాల్షియంతో ఎముకలు బలంగా తయారవుతాయి. బాలింతలు తీసుకుంటే తల్లిపాలు పిల్లలకు పుష్కలంగా అందుతాయి.





## సుఖప్రసవం కోసం పాటించాల్సిన డైట్



ప్రతి ఒక్క స్త్రీకి బిడ్డకు జన్మనివ్వడం అనేది ఒక అదృష్టంలాగా భావించి కడుపుతో ఉన్నప్పుడు ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు.డాక్టర్లు సజెస్ట్ చేసిన ప్రకారం టాబ్లెట్లు మరియు టానిక్కులు వాడుతూ వారి డైట్లను మార్చుకుంటూ కూడా ఉంటారు.మరీ ముఖ్యంగా పెద్దలు బిడ్డ మరియు తల్లి ఇద్దరి కోసం బోజనాలు తినాలని చెబుతూ ఎక్కువ పెడుతూ తినమని చెబుతూ ఉంటారు.దీనివల్ల వారి వెయిట్ గైన్ అవడమే కాకుండా, లోపల ఉన్న బిడ్డకు హాని కలగడం,సుఖ ప్రసవము కాకపోవడం వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. అలా అవగాహన లోపం వల్ల అతిగా తినడం కన్నా, ఆహార నిపుణులు చెప్పే కొన్ని రకాల డైట్లను ఫాలో చేయడం చాలా మంచిది.సుఖప్రసవం కోసం ఎలాంటి డైట్లను మనం ఫాలో అయితే మంచిదో,ఎలాంటి పదార్థాలు తీసుకోవాలో మనము తెలుసుకుందాం పదండి..

పాలు..: రోజు ఉదయాన్నే కాఫీ టీ బదులుగా పాలు తీసుకోవడం చాలా ఉత్తమం ఇందులో నుంచి వచ్చే కాల్షియం సుఖప్రసాద్ కి దోహదపడటమే కాకుండా, బిడ్డ ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది.కాఫీ టీ తాగడం వల్ల అందులోని కేపెన్ గ్యాస్ కి ఫోన్ చేయడమే కాకుండా, బిడ్డ ఎదుగుదలను కూడా ఆపేస్తుంది.

బాదం: నానబెట్టిన బాదం పోషకాల బాంఢాగారం అని చెప్పవచ్చు.దీనిలో ఎన్నో మినరల్స్,పొటాషియం,ఐరన్, విటమిన్ ఇ లు పుష్కలంగా లభిస్తాయి.రోజూ తీసుకోవడంతో బాదం మీకు అవసరమైన శక్తిని ఇస్తుంది.ఇందులో ఉండే విటమిన్ ఇ మీ పిల్లల మెదడు అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుంది.

ఆకుకూరలు..: ఏదో ఒక ఆకుకూర భోజనంలో తినడం అలవాటు చేసుకోవాలి.ఇందులో ఉన్న విటమిన్ కె,మెగ్నీషియం,విటమిన్ %జు%,ఐరన్ మరియు జింక్ సుఖప్రసవానికి తోడ్పడుతాయి.కావున గర్భిణీ స్త్రీలు రోజుకు 100 గ్రామ్స్ ఏదో ఒక ఆకుకూరని తీసుకోవడం ఉత్తమం.

గుడ్లు..: గుడ్లలో కాల్షియం,ప్రోటీన్,విటమిన్–బి12 లు పుష్కలంగా లభిస్తాయి.కడుపుతో ఉన్న ప్రతి స్త్రీ గుడ్లను తినడం వల్ల కడుపులో పెరుగుతున్న శిశువు మెదడు, వెన్నుపాము బాగా అభివృద్ధి దోహదపడతాయి. గుడ్లలోని ప్రోటీన్,కాల్షియం మీకు,మీ బిడ్డ ఎముకలను బలంగా ఉంచి,ప్రసవం అయ్యేందుకు సహాయపడతాయి.

పండ్లు..: సీజనల్ వచ్చే పండ్లను రోజుకు ఏదో ఒకటి తీసుకోవడం వల్ల,ఇందులో ఉన్న ప్రోటీన్ మరియు విటమిన్ సి సుఖప్రసమయం అయ్యేందుకు దోహదపడతాయి. కావున ప్రతి ఒక్కరు ఈ పైన చెప్పిన ఆహారాలన్నీ తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ,సుఖప్రసవమయ్యేందుకు జాగ్రత్త పడండి.

## పరగడుపున కరివేపాకు, వెల్లుల్లి తింటే కలిగే లాభాలు?



కరివేపాకు ఇంకా అలాగే వెల్లుల్లి మన ఆరోగ్యానికి చాలా రకాలుగా మేలు చేస్తాయని అందరికి తెలుసు.ఎందుకంటే వీటిలో అనేక ఔషధ గుణాలు, ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. వీటిని వాడడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొంద వచ్చు. అయితే వంటల్లో వాడడానికి బదులుగా వీటిని పరగడుపున తినడం వల్ల మనం ఖచ్చితంగా మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కరివేపాకును, వెల్లుల్లిని పరగడుపున తినడం వల్ల వాటిలో ఉండే పోషకాలు మన శరీరానికి చక్కగా అందుతాయి.ఇప్పుడు వాటి వల్ల కలిగే ప్రయోజనాలను మనం మరింత అధికంగా పొందవచ్చు.ప్రతి రోజూ ఉదయం 5 కరివేపాకు ఆకులను, ఒక వెల్లుల్లిని బాగా నమిలి మింగాలి. ఆ తరువాత ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిని తాగాలి. ఇలా తీసుకోవడం వల్ల మనం చాలా రకాల అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చు. ఇలా కరివేపాకును, వెల్లుల్లిని తీసుకోవడం వల్ల శరీరంలో పేరుకుపోయిన కొవ్వు ఇంకా కొలెస్ట్రాల్ సులభంగా తొలగి పోతుంది. అలాగే అధిక బరువు సమస్య నుండి చాలా సులభంగా బయటపడవ చ్చు. ఇంకా అలాగే వెల్లు ల్లిని, కరివేపాకును కలిపి తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు సమస్య అదుపులో ఉంటుంది.గుండె ఆరోగ్యం బాగా మెరుగపడుతుంది. శరీరంలో రోగనిరోధక శక్తి బాగా పెరుగుతుంది. ఇంకా వైరస్, బ్యాక్టీరియాల వల్ల కలిగే ఇన్ఫెక్షన్ ల బారిన పడకుండా ఉంటాము. కరివేపాకును, వెల్లుల్లిని కలిపి తీసుకోవడం వల్ల శరీరంలో పేరుకుపోయిన మలినాలు ఇంకా విష పదార్థాలు తొలగిపోతాయి. శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ఇంకా అంతేకాకుండా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా ఉంటాము. ప్రతి రోజూ ఉదయం పరగడుపున కరివేపాకు, వెల్లుల్లిని కలిపి తీసుకోవడం వల్ల రక్తహీనత తగ్గుతుంది.అలాగే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఇంకా జీర్ణాశయ సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి. కంటిచూపు కూడా కూడా మెరుగుపడుతుంది. ఈ విధంగా కరివేపాకు, వెల్లుల్లిని ప్రతి రోజూ ఉదయం పరగడుపున తీసుకోవడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని చక్కటి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## ఈ సమస్యలుంటే అస్సలు తినొద్దు?

వంకాయలతో చేసే వంటకాలు చాలా రుచిగా ఉండడంతో పాటు వీటిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి కూడా చాలా రకాలుగా మేలు కలుగుతుంది. వంకాయలతో చేసే వంటకాలు రుచిగా ఉన్నప్పటికి ఇంకా ఇవి మన ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికి వివిధ రకాల ఆరోగ్య సమస్యలు ఉన్న వారు వీటిని అస్సలు తీసుకోకూడదు. ఎందుకంటే మనం వంకాయలను తీసుకోవడం వల్ల ఆ సమస్యలు ఇంకా ఎక్కువయ్యే అవకాశం ఉంది. కాబట్టి అలాంటి వారు వంకాయలను తీసుకోకపోవడమే చాలా మంచిది.ముఖ్యంగా జీర్ణ సమస్యలు ఉన్న వారు ఈ వంకాయలను అస్సలు తీసుకోకూడదు. ఎందుకంటే వంకాయలను తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం వంటి సమస్యలు మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంది.ఇంకా తరుచూ జలుబు వంటి ఎలర్జీలతో బాధపడే వారు కూడా వంకాయలను తీసుకోకూడదు. ఇంకా అలాగే మానసిక ఒత్తిడి, ఆందోళన వంటి వాటితో బాధపడే వారు కూడా వంకాయలను తీసుకోకపోవడమే మంచిది.అలాగే ఒత్తిడితో బాధపడే వారు వంకాయలను తీసుకోవడం వల్ల సమస్య మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంది. ఇంకా అదే విధంగా రక్తహీనత సమస్యతో బాధపడే వారు కూడా వంకాయలను ఆహారంలో భాగంగా తీసుకోకపోవడమే మంచిది. ఈ వంకాయలను తీసుకోవడం వల్ల శరీరంలో రక్తం పెరగడం తగ్గుతుంది. కాబట్టి రక్తహీనతతో బాధపడే వారు కూడా వంకాయలను చాలా దూరంగా ఉంచాలి.అలాగే మొలల సమస్యతో బాధపడే వారు కూడా వంకాయలను తీసుకోకపోవడమే మంచిది. ఈ వంకాయలను తీసుకోవడం వల్ల మొలల సమస్య మరింతగా పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇంకా అలాగే కళ్లల్లో దురద వంటి సమస్యలతో బాధపడే వారు కూడా వంకాయలను తీసుకోకూడదు. ఇక మూత్రపిండాల్లో రాళ్ల సమస్యతో బాధపడే వారు కూడా వంకాయలను అస్సలు తీసుకోకూడదు. ఎందుకంటే వంకాయలను తీసుకోవడం వల్ల ఈ సమస్య మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంది. వంకాయలు మన ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికి ఈ సమస్యలు ఉన్నవారు వాటికి చాలా దూరంగా ఉండడమే మంచిదని లేదంటే ఆ సమస్యలు మరింత ఎక్కువయ్యే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

## షాక్‌లో తారక్ ఫ్యాన్స్



ఈ రోజుల్లో చిత్ర బృందాలు చాలా సీక్రెట్‌గా ఉంచాలనుకున్న విషయాలు కూడా ఏదో ఒక దశలో బయటికి వచ్చేస్తుంటాయి. చిత్ర బృందంలోని వాళ్లే ఎవరో ఒకరు మీడియాకు విషయం లీక్ చేయడం..లేదా తమ సన్నిహితులతో విషయం చెబితే వాళ్లు ఇంకెవరితోనో పంచుకోవడం.. అలా సోషల్ మీడియా, మీడియాలో విషయం బట్టబయలు అయిపోవడం జరుగుతుంటుంది. అందులోనూ ఒక సినిమాను రెండు భాగాలుగా తీయాలని అనుకుంటే దాన్ని దాచడం చాలా చాలా కష్టమైపోతుంది. ఈ పార్ట్-2 ట్రెండ్ మొదలయ్యాక అధికారిక ప్రకటన రావడానికి చాలా ముందే విషయం బయటికి వచ్చేస్తోంది. ఇలాంటి రోజుల్లో దేవర టీం అందరికీ పెద్ద షాక్ ఇచ్చింది. బుధవారం దర్శకుడు కొరటాల శివ స్వయంగా ప్రకటన చేసే వరకు ఎక్కడా ఈ విషయం అస్సలు లీక్ కాలేదు. ఇది ఎన్టీఆర్ అభిమానులకే కాదు.. మీడియా వాళ్లకు కూడా పెద్ద షాక్. మీడియాకు విషయం చేరకుండా దేవర టీం ఎంత పకడ్బందీగా వ్యవహరించిందో అని అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఈ విషయంలో ఆ టీంను అభినందిస్తున్నారు. ఇక దేవర టీంను ఎప్పుడూ అప్‌డేట్ అప్‌డేట్ అంటూ వెంటపడే అభిమానులు.. తాము అస్సలు ఊహించని విధంగా పార్ట్-2 అప్‌డేట్ ఇవ్వడంతో ఒక రకమైన షాక్‌లో ఉన్నారు. దీనిపై ఎలా స్పందించాలో తెలియని అయోమయం వారిలో కనిపిస్తోంది. ముందు విషయాన్ని జీర్ణించుకుని ఆ తర్వాత తమ ఎగ్జైట్మెంట్‌ను పంచుకుందాం అనుకుంటున్నారు. దేవర మీద మామూలుగానే అంచనాలు ఒక రేంజిలో ఉండగా.. పార్ట్-2 అనౌన్స్ చేయడం, దాని గురించి చెబుతూ కొరటాల ఔట్‌పుట్ గురించి గొప్పగా మాట్లాడటంతో ఇంకా అంచనాలు పెరిగిపోయాయి అభిమానుల్లో. పార్ట్-1 అనుకున్నట్లే వచ్చే ఏడాది ఏప్రిల్ 5న రాబోతుండగా.. ఇంకో ఏడాది లోపే పార్ట్-2ను కూడా తేవాలనుకుంటోంది దేవర టీం.

## ఒక్క ఫైట్ కోసం నాలుగున్నర కోట్లా?



నాలుగున్నర కోట్లు అంటే చిన్న సినిమాలు రెండు తీసేయొచ్చు. ఇంత బడ్జెట్లో రామ్ అనే మిడ్ రేంజ్ హీరో సినిమాలో కేవలం ఒక్క యాక్షణ్ సీక్వెన్స్ తీశారు అంటే షాకవ్వకుండా ఉండలేదు. అతను హీరోగా నటించిన కొత్త చిత్రం 'స్కంద'లో ఫస్ట్ ఫైట్‌కు అంతే బడ్జెట్ అయిందట. ఈ విషయాన్ని దర్శకుడు బోయపాటి శ్రీను స్వయంగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. ఈ చిత్రంలో రామ్ ఇంట్రోను హైదరాబాద్ పాత బస్తీలో జరిగే సదరు పండగ నేపథ్యంలో చిత్రీకరించిన సంగతి తెలిసిందే. సదరు పండుగలో దున్నపోతుల మధ్య పోటీ నిర్వహిస్తుండగా.. అక్కడికి ముఖ్యమంత్రి వస్తాడు. బర్రెలకు ఇంజక్షన్లు ఇచ్చి అవి అదుపు తప్పే గందరగోళంలో సీఎంను లేపేయాలని ప్రత్యర్థి వర్గం ప్లాన్ చేస్తే.. హీరో రంగంలోకి దిగి వాళ్లను అడ్డుకుంటాడు. ఈ నేపథ్యంలో బుల్ ఫైట్‌ను కొంచెం భారీగానే చిత్రీకరించాడు బోయపాటి. రెగ్యులర్ ఫైట్లతో పోలిస్తే ప్రేక్షకులకు ఇది భిన్నమైన అనుభూతినే ఇస్తుంది కానీ.. ఇది మరీ ఔట్ స్టాండింగ్, వావ్ అనుకునే రేంజిలో అయితే ఏమీ లేదు. ఈ యాక్షన్ సీక్వెన్సుకి ఏకంగా నాలుగున్నర కోట్లు పెట్టారంటే విడ్డూరంగానే అనిపిస్తుంది. రామ్ స్థాయి హీరో సినిమాలో ఇంత ఖర్చు టూ మచ్ అనే చెప్పాలి. ఈ సీక్వెన్స్ కోసం పెద్ద సంఖ్యలో బర్రెల్ని తెప్పించడంతో పాటు.. ఏకంగా 29 జనరేటర్లు వాడినట్లు బోయపాటి వెల్లడించాడు. అలాగే వందల సంఖ్యలో పహిల్వాన్లను కూడా రప్పించారట. లైటింగ్‌కు కూడా భారీగా ఖర్చయిందని.. కొన్ని రోజుల పాటు రిహార్సల్స్ చేసి ఈ సీక్వెన్స్ తీశామని.. అందువల్ల భారీగా ఖర్చు తప్పలేదని బోయపాటి తెలిపాడు. ఐతే సినిమాలో కంటెంట్ మీద దృష్టిపెట్టకుండా.. ఇలాంటి అవసరం లేని హంగుల మీద ఫోకస్ పెట్టడం వల్లే 'స్కంద'కు బడ్జెట్ చాలా పెరిగిపోయిందని.. అందుకే ఇప్పుడు బాక్సాఫీస్ దగ్గర డిజాస్టర్ ఫలితం వస్తోందని అర్థమవుతోంది.

## మరో అద్భుతమైన పాట

'స్పార్క్ లైఫ్' సినిమాతో విక్రాంత్ హీరోగా తెలుగు తెరకు పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాతో హీరోగా మాత్రమే కాకుండా.. కథ రచన, స్క్రీన్ ప్లేను కూడా అందిస్తున్నారు. ఈ మూవీలో మెహరీన్, రుక్సార్ ధిల్లాన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ మీద ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా ఈ మూవీ చిత్రీకరణ పూర్తయింది. ఈ సైకలాజికల్ థ్రిల్లర్ నవంబర్ 17న థియేటర్లోకి రాబోతోంది. 'యమా ఆనందం..' అనే పాటతో ఈ మూవీ మ్యూజికల్ ప్రమోషన్స్ ప్రారంభించింది చిత్రయూనిట్. తాజాగా సెకండ్ సింగిల్ 'ఇది ఇది మాయ'ను రిలీజ్ చేసి మళ్లీ శ్రోతలను కట్టిపడేసేందుకు చిత్రయూనిట్ రెడీ అయింది. బుధవారం ఈ పాటను రిలీజ్ చేశారు. అనంత శ్రీరామ్ సాహిత్యం, శ్రేయా ఘోషాల్, హేషమ్ అబ్దుల్ వాహబ్ ద్వయం గాత్రం ఈ పాటకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. విక్రాంత్, మెహరీన్‌ల మీద చిత్రీకరించిన ఈ పాటలో వీరిద్దరి కెమిస్ట్రీ అద్భుతంగా పండినట్టుగా కనిపిస్తోంది.



# లియో సెన్సార్ పూర్తి..

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ నటిస్తున్న లియో సినిమా గురించే ట్విట్టర్ లో పెద్ద చర్చ జరుగుతోంది. ఈ ఏడాది వారసుడు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విజయ్..ఆశించిన ఫలితాన్ని మాత్రం అందుకోలేకపోయాడు. ఇక దీంతో అందరి చూపు లియో మీదనే ఉంది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను సెవెన్ స్క్రీన్ స్టూడియో పై లలిత్ కుమార్ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రంలో విజయ్ సరసాబా త్రిష నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అక్టోబర్ 5 న లియో ట్రైలర్ రిలీజ్ కు మేకర్స్ ముహూర్తం కూడా ఖరారు చేశారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులను జరుపుకొంటుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ సినిమా సెన్సార్ ను పూర్తిచేసుకుంది చిత్రబృందం తెలిపింది. సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ వచ్చిందని మేకర్స్ తెలిపారు. ఇక సెన్సార్ సభ్యులు తెలిపినది ప్రకారం.. కొన్ని సీన్స్ లో విజయ్ యాక్టింగ్ వేరే లెవెల్ అని, ఆయన కెరీర్ లోనే బెస్ట్ సినిమాల్లో లియో ఉంటుందని సమాచారం. దీంతో ఈ సినిమాపై అభిమానులు మరింత అంచనాలను పెంచేసుకున్నారు. లియో సినిమాలో విజయ్ కు ధీటుగా




విలనిజాన్ని పండించడానికి స్టార్ హీరోలను దింపాడు లోకేష్. ఇప్పటికే.. విజయ్, సంజయ్ దత్ ఢీ కొడుతున్న పోస్టర్ ను రిలీజ్ చేసి హైప్ క్రియేట్ చేశాడు. ఇక సంజయ్ దత్ మాత్రమే కాకుండా అర్జున్ సర్జా, అర్జున్ దాస్ లాంటి విలన్స్ కూడా ఉన్నారు. అంతేకాకుండా లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ లో లియో కూడా ఉందని, రోలెక్స్ కు సంబంధించిన పాత్ర కూడా ఇందులో చూపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. మరి ఇందులో నిజమెంత అనేది తెలియాలంటే.. అక్టోబర్ 19 వరకు ఆగాల్సిందే.

## మహేష్ ఫ్యాన్స్ ఇరకాటం

చిన్న సినిమాలను పెద్ద హీరోలు ప్రోత్సహించడం ఎంతైనా అవసరమే. అయితే అభిమానులు దాన్ని ఎప్పుడూ ఒకేలా రిసీవ్ చేసుకోరు. రకరకాల డిస్కషన్లు పెట్టేస్తారు.ఎల్లుండి విడుదల కాబోతున్న మ్యాడ్ ట్రైలర్ ని మహేష్ బాబు షేర్ చేసి శుభాకాంక్షలు చెబుతూ ఎప్పుడెప్పుడు చూడాలని ఉందాని ట్వీట్ పెట్టాడు. దీనికి కారణం లేకపోలేదు. మ్యాడ్ కోసం నిర్మాతగా మారిన సోదరి కోసం సమర్పకుడిగా వ్యవహరిస్తున్న నాగవంశీ కోసమే మహేష్ సపోర్ట్ ఇచ్చాడని వేరే చెప్పనక్కర్లేదు. అయితే రిలీజయ్యాక హిట్ టాక్ వచ్చాక అప్పుడు ఆనందాన్ని పంచుకుంటే బాగుంటుందని ఫ్యాన్స్ వెర్షన్. ఆ మధ్య మేం ఫేమస్ కి సైతం మహేష్ ఇలాగే సపోర్ట్ చేస్తే దాని మీద సోషల్ మీడియాలో పెద్ద చర్చ జరిగింది. తనతో మేజర్ లో నిర్మాణ భాగస్వాములుగా ఉన్నందుకు చాయ్ బిస్కెట్ బృందం రిక్వెస్ట్ మీద మహేష్ ఓ రెండు ముక్కలు దాని గురించి ఎక్కువే చెప్పాడు. కట్ చేస్తే బొమ్మ ఆశించిన స్థాయిలో ఆడలేదు. సక్సెస్ మీట్లు, ఫ్రీ షోలు, మీట్ ది ప్రెస్ లు ఎన్ని పెట్టినా బ్లాక్ బస్టర్ కాలేకపోయింది. పర్వాలేదనిపించుకుంది అంతే. ఆ మధ్య అనిల్ సుంకర నిర్మాతనే ఉద్దేశంతో భోళా శంకర్ కు సైతం మహేష్ విషెస్ చెప్పాడు. దాని ప్రతికూల ఫలితం ఊహించిందే కాబట్టి పెద్దగా హైలైట్ అవ్వలేదు. కేవలం మొహమాటం వల్లే మహేష్ ఇలా రిలీజ్ కాని సినిమాలకు ట్వీట్ చేస్తున్నాడని అభిమానుల నుంచి మిశ్రమ స్పందన రాబడుతోంది. అసలే మ్యాడ్ లో యూత్ ఫుల్ జోకులతో పాటు కాసిన్ని డబుల్ మీనింగులు కూడా ఉన్నాయని టీజర్ లోనే హింట్ ఇచ్చారు. ఒకవేళ బ్లాక్ బస్టర్ అయితే ఇబ్బంది లేదు కానీ తిరిగి ఏదైనా కొంచెం తేడా కొట్టిందంటే కొంచెం ఇబ్బంది తప్పదు. గుంటూరు కారం అప్డేట్స్ కోసం కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కి దసరా సందర్భంగా ఫస్ట్ ఆడియో సింగల్ ఎప్పుడు వస్తుందో చెప్పబోతున్నారు. అంతకు మించి ఈ నెలలో ఎలాంటి సర్ప్రైజులు ఉండకపోవచ్చు.



## ట్రిపుల్ రోల్ బాగా ఎట్రాక్ట్ చేసింది



నైట్రో స్టార్ సుధీర్ బాబు, సెన్సిబుల్ ఫిల్మ్ మేకర్ కమ్ నటుడు హర్షవర్ధన్ దర్శకత్వంలో చేస్తున్న యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ మామా మశ్చీంద్ర.శ్రీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ పై నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు నిర్మించిన ఈ చిత్రం టీజర్, ట్రైలర్ తో ఆకట్టుకుంది. తెలుగు, హిందీ భాషల్లో రూపొందిన ఈ ద్విభాషా చిత్రాన్ని ఈ వీకెండ్ ఎట్రాక్షన్ గా విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో హీరో సుధీర్ బాబు మీడియాతో మాట్లాడాడు. సినిమాలో తనకు నచ్చిన ఎలిమెంట్స్ గురించి చెప్పుకొచ్చాడు. "ఇందులో నన్ను ఎక్సయిట్ చేసింది ట్రిపుల్ రోల్. కృష్ణమ్మ కలిపింది, భాగీ, భలే మంచి రోజు లాంటి చిత్రాలలో డిఫరెంట్ రోల్స్ చేసుకుంటూ వచ్చాను. నేను ఇలాంటి పాత్రలు కూడా చేయగలను అని ప్రేక్షకులు యాక్సెప్ట్ చేశారు. మామ మశ్చీంద్ర లో ట్రిపుల్ రోల్ ని ఒక అవకాశంగా భావించాను. ఇందులో మూడు పాత్రలకు మూడు డిఫరెంట్ యాసలు ఉంటాయి. ఒక పాత్ర తెలంగాణ, మరొకటి ఉత్తరాంధ్ర, ఇంకొ పాత్రకు రాయలసీమ యాస ఉంటుంది. ఈ మూడు యాసలు నావి కాదు. ఓల్డ్ పాత్రకు వేరే వాళ్లతో డబ్బింగ్ చెప్పించాం. అది నా రెగ్యులర్ భాష. ప్రతి పాత్రకు వేరియేషన్ ఉంది. ఒక పాత్ర కోసం బరువు పెరిగాను. మరో పాత్రకు ప్రోస్తటిక్స్ వాడాం. యంగ్ గా కనిపించే పాత్ర కోసం డైట్ రొటీన్ పాటించాను. ఈ చిత్రం మెంటల్ గా ఫిజికల్ గా ఒక ఛాలెంజ్."ఇలా సినిమా కోసం తను పడిన కష్టాన్ని బయటపెట్టాడు సుధీర్ బాబు. ఈ సినిమా కోసం తను రిస్క్ చేయాలనుకున్నానని, కానీ మహేష్ బాబు అంగీకరించలేదని చెప్పుకొచ్చాడు. "నిజానికి ఒక పాత్ర కోసం బరువు ని రియల్ గా పెంచాలని అనుకున్నాను. అయితే సడన్ గా అంత బరువు పెరగడం మంచిది కాదని మహేష్ బాబు గారితో పాటు సన్నిహితులందరూ చెప్పారు. దీంతో ప్రోస్తటిక్ ని వాడాల్సి వచ్చింది. యంగ్ పర్సన్ కి వాడే ప్రోస్తటిక్ మెటిరియల్ చాలా స్టిఫ్‌గా ఉంటుంది.

# సల్మాన్ సినిమా ట్రయిలర్ రెడీ

సల్మాన్ ఖాన్, కత్రినా కైఫ్ జంటగా నటిస్తున్న సినిమా టైగర్3. యష్ రాజ్ ఫిల్మ్స్ పతాకంపై ఆదిత్య చోప్రా తెరకెక్కిస్తున్నారు.ఈ సినిమా ట్రైలర్‌ని అక్టోబర్ 16న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు ఆదిత్య చోప్రా. ఈ ఏడాది దీపావళి కానుకగా విడుదల చేయనున్నారు టైగర్3 మూవీని.యష్‌రాజ్ ఫిల్మ్స్ నుంచి వస్తున్న స్పై సినిమాలంటే అందరిలోనూ ఓ రకమైన ఆసక్తి. ఇప్పటికే వాళ్లు స్పై యూనివర్స్ ని క్రియేట్ చేసి పెట్టారు. దాన్ని టైగర్-3తో మరింత ముందుకు తీసుకెళ్లబోతున్నారు. సల్మాన్ ఖాన్, కత్రినా కైఫ్ నటిస్తున్న సినిమా ఇది. ఇండియన్ సినిమా మునుపెన్నడూ చూడనంత యాక్షన్ ను ఇందులో చూపించబోతున్నారట.ఏక్థా టైగర్, టైగర్ జిందా హై సినిమాలు సాధించిన సక్సెస్ చూసిన తర్వాత ఆదిత్య చోప్రాకి ఈ జోనర్ మీద నమ్మకం అమాంతం పెరిగింది. ఆ విశ్వాసం నుంచి పుట్టినవే కబీర్ అలియాస్ హృతిక్ రోషన్ వార్, పఠాన్ అలియాస్ షారుఖ్‌ఖాన్ పఠాన్. పఠాన్ సమయంలోనే స్పై యూనివర్స్ గురించి ఈ ఫ్రాంఛైజీ లోగో గురించి ప్రకటించారు ఆదిత్యా చోప్రా. స్పై యూనివలర్స్ లో క్రాస్ ఓవర్ క్యారక్టర్ల గురించి కూడా పఠాన్ సమయంలోనే ప్రకటించారు. క్రాస్ ఓవర్ కేరక్టర్ల ప్రాజెక్టుగా పఠాన్ మెటీరియలైజ్ అయింది. సల్మాన్ ఖాన్‌నీ, షారుఖ్ ఖాన్‌ని, యాక్షన్ సీక్వెన్స్ లో పఠాన్ స్క్రీన్స్ మీద చూసిన వారికి కిక్ ఇచ్చింది.యష్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్ పై తెరకెక్కించబోయే నెక్స్ట్ సినిమాల్లోనూ ఈ క్రాస్ ఓవర్ క్యారెక్టర్లు సందడి చేయబోతన్నాయి. చూస్తుంటే, టైగర్-3లో కూడా అది ఉండేలా ఉంది. ఈ సినిమాకు మనీష్ శర్మ దర్శకుడు.



Printed and Published and Owned by **K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **Phone No. 9491789892, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**